
జ్ఞాన యోగం

ఆత్మ తత్వ వివేకము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org

సదాశివ సమారంభాం


గురు దక్షిణామూర్తి


గురు వేదవ్యాస మహర్షి


గురు శుక మహర్షి


గురు నారద మహర్షి


గురు వాల్మీకి మహర్షి


గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ


గురు బాబాజి


గురు గౌతమ బుద్ధ


గురు ఆదిశంకరాచార్య


గురు రామానుజాచార్యులు


గురు జ్ఞానేశ్వర్


గురు రవిదాస్


గురు కబీర్ దాస్


గురు చైతన్య మహా ప్రభువు


గురు నానక్


గురు రాఘవేంద్ర స్వామి


గురు వీరబ్రహ్మేంద్ర స్వామి


యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి


గురు లాహిరి మహాశయ


గురు రామకృష్ణ పరమహంస


అమ్మ శారదా దేవి


గురు వివేకానంద


గురు సాయిబాబా


గురు అరబిందో


గురు రమణ మహర్షి


గురు యోగానంద


గురు భక్తివేదాంత ప్రభుపాద


గురు మళయాళ స్వామి


గురు విద్యాప్రకాశానందగిరి


గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..







"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in

Digital Library of India: Inc

www.new.dli.ernet.in

Digital Library of India

Hosted by: Indian Institute of Science, Bangalore in co-operation with
CMU, IIIT-H, NSF, ERNET and MCIT for the Govt. of India and 21 major participating centres.

Home | Vision | Mission | Goals | Benefits | Content Selection | Current Status | People | Funding | Copyright Policy | FAQ | RFP

Books Journals Newspapers Palm-Leaves (Manuscripts)

Title: Ramayanam
Author:
Year: to
Subject: Any Subject
Language: Telugu
Scanning Centre: Any Centre
Clear | Search

Presentations and Report
Statistics Report
Status Report
Feedback | Suggestions | Problems | Missing links or Books

Click here for PDF collection
DLI MIRROR at IUCAA Data Center PUNE

DLI

For the first time in history, the Digital Library of India is digitizing all the significant works of Mankind.

Click Here to know More about DLI New!

Books	Journals	Newspapers	Manuscripts
Rashtrapati Bhavan CMU-Books Sanskrit TTD,Tirupathi Kerala Sahitya Akademi	INSA	Times of India Indian Express The Hindu Deccan Herald Eenadu Vaartha	Tamil Heritage Foundation AnnaUniversity NEW!

Title Beginning with.

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Author's Last Name

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Year

1850-1900 | 1901-1910 | 1911-1920 | 1921-1930 | 1931-1940 | 1941-1950 | 1951-

Subject

Astrophysics | Biology | Chemistry | Education | Law | Mathematics | Mythology | Religion | For more subjects...

Language

Sanskrit | English | Bengali | Hindi | Kannada | Marathi | Tamil | Telugu | Urdu

అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీః

పరమహంసాయ ధీమహి

ఆత్మ తత్త్వ వివేకము

"శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే"

ఈశ్వర అల్లా తేరేనాం సబ్‌కో సన్మతి దేరఘురామ్!

అను సూక్తుల తాత్త్విక వివరణ.



రచయిత:

చిత్కళాతపస్వి బిరుదాంకిత

డా॥ యల్. విజయగోపాలరావు, *L. I. M.* (Madras)

డో. నెం. 21-5-13 ఆర్. యస్. పేట,

తెనాలి (ఆంధ్ర) 522 201.


This book is published with the financial Assistance of **Tirumala Tirupati Devastanams** under their Scheme "Aid to publish Religious Books."

విషయ సూచిక

		పేజి
1.	ఆత్మతత్త్వ వివేక ప్రసక్తి	
2.	దేవుని పుట్టుక	2
3.	జాతీశ్వరులు-నియతేశ్వరులు	4
4.	దృక్ - దృశ్యములు	10
5.	ప్రాగాత్మ - పశ్చాదాత్మ	15
6.	ఆత్మతత్త్వ నిరూపణకు ప్రాతిపదికలు	
	i. అవస్థాత్రయము	16
	ii ఉపనిషద్వాణి	26
	iii. ప్రత్యభిజ్ఞా సిద్ధాంతము	32
	iv. మాయావాద వైభవము	38
7.	మాయకు నిర్వచనములు	50
8.	ఆత్మతత్త్వము - గీతాబోధ	68



శ్రీ



ఆత్మతత్త్వ వివేకము

శ్లో॥ ఆత్మలాభాత్పరోలాభో । నాస్తీతి మునయో విదుః ।
తల్లాభార్థం కవిస్తౌతి । స్వాత్మానం పరమేశ్వరమ్ ॥

ఈ కారిక శ్రీ సురేశ్వరాచార్యకృత మానసోల్లాసము నందలిది. ఆత్మజ్ఞాన లాభమున కంటెను అధికతరమగు లాభము మరొకటి లేదనియే దీని భావము. ఈ విషయమును జ్ఞాననేత్రముతో మునులు తెలిసికొని ఆదేశించిరిగాన ఆత్మతత్త్వ వివేకమే జిజ్ఞాసువులు పొందదగినదనియు అందుకు తత్త్వసాధన దప్ప మరొక మార్గము లేదనియు నిర్ధారింపబడినది. మానసోల్లాసమునకు మూలగ్రంథమగు శ్రీ దక్షిణామూర్తి శ్లోకములకును ఆత్మప్రబోధమునందే తాత్పర్యమనుటయు సుప్రసిద్ధము. కనుక ఇట్టి ఆత్మతత్త్వ వివేక సముపార్జనమే మనకు ప్రకృతము. అస్తు !

ఆత్మతత్త్వ విషయమును పరిశీలించుటకు ముందు ఒక మర్మమును విప్పిచెప్పి తేటతెల్లము జేయు టావశ్యకమని భావింతును. ఏమందురా? ఆత్మయన దేవుడని అభిప్రాయపడకండి. ఆత్మతత్త్వ వివరణకుముందు దేవుని పుట్టుక విషయమును వివరింతును వినండి :—

దేవుని పుట్టుక :

ఈ ప్రపంచమును అందలి జీవకోటిని ఎవరో ఒకాయన సృష్టించాడని దానిని రక్షించుచుంటాడనీ మీరు అంటుంటారే! ఆయన్నే— ఆ సృష్టి స్థితి లయముల పొసగించుకాలమున "దేవుడు" అని పరిభాషించి పలుకుతూ యుంటారు. ఈ ప్రపంచము దాని సృష్టి ప్రసక్తము గాకయుండే దేవుని విషయము అసలు ప్రసక్తమై యుండెడిదే గాదు. ఆయన ఉనికియు ఉటంకింపబడి యుండెడిదే గాదు. ఏమన-

ఈ సృష్టియే లేనియెడల తాను సృష్టించే దెవరిని? పాలించే దెవరిని? తాను ఒక డున్నాడని అనుకొనవలసిన అవసరమేమిటి? అందువలన "బహుస్యాం ప్రజాయేయ" అను నొక సంకల్పము స్పందన కలిగినప్పుడే ఈసృష్టి సంభవమై ఆ దేవుని పుట్టుకయు సంభవమయ్యెను. అయితే "పుట్టుట గిట్టుటకొరకె" అను సూక్తి ఈ దేవునికికూడ వర్తించునా? ప్రలయకాలమున ఆ పరబ్రహ్మమునకుదప్ప ఈ సగుణకార్యబ్రహ్మకునికి ఊహాతీతమే. కనుక మాయను ఉపాధిగ గ్రహించి ప్రవృత్తిని ప్రారంభించిన దినమే దేవుని జన్మదినమని సంభావింపవలసి యున్నది. అపుడు అవిద్యోపాధికుడగు జీవుని స్థాయి నతిక్రమించి పైస్థాయి కధిగమించిన మాయోపాధి సహిత చైతన్య విశేషమే ఈ దేవుడు.

The conception of the word 'God' is in relation to the Cosmos only. When the Cosmos has no existence the extra Cosmic God also cannot be conceived and adored as such. The aspects of Spirit and matter were conceived in the integral whole— the Poornam and the spirit that is responsible for the Unity, harmony and the evolutionary process of the Universe is termed as 'God' Thus God was born by way of manifestation of His own Sakti at the time of the inception of the evolutionary process only and not by uterine birth. He is the all permeating Paraprakruti or Hiranyagarbha. God is therefore not the Absolute, not the Substratum known as the Adhistanam nor the nameless, formless, qualityless Nirvisesha Parabramham who is the nonvibrant prime Causal principle — the Nirguna Karana Bramham— our Atma Tatwam, that which can only be experienced by intuition in a State of Manolayam.

గీర్వాణ పదమగు ఆత్మకు తెలుగున "తాను" అని అర్థము. ఈ తాను సాపేక్షిక పదము (Relative idea) ఉపాధి అనగా దేహము అనేది ఒకటి ఉంటేనే ఈ తానుకు అన్వయము లభించుతుంది. నిరపేక్షిక భూమికయందు (The Absolute plane) ఆ తాను ఎవ్వరని అంటే— "ఆ తాను-తానే" అనవలసి యుంటుంది. అంటే-తానుగాని మరొక తాను ప్రసక్తము గాజాలదనియే భావముగానీ, ప్రాకృతమగు దేహమొకటి ప్రసక్తముగానేరదు. ఫలానా అని మరొక దివ్యతత్త్వమునో ప్రాకృతమగు మూర్తినో పేర్కొన నవకాశముండదు. ఆ నిరతిశయ తాను ఏకైకము,

అద్వితీయమునగు కేవల తత్త్వము మాత్రమేనని గ్రహింపవలయును. ఈ తత్త్వమే ఆత్మ. It is the thing in itself. విభునగు ఈ దానును పొందుటకు ముందు ప్రాతిపదికగ గ్రహించ వలసినది ప్రత్యగాత్మ యనబడు కూటస్థ బ్రహ్మయనియే. ఇదియే సూటియగు సముచితమగు దివ్యతత్త్వము. "ఆత్మానం విజానీయాత్" అను ఆదేశమునకు లక్ష్యమీ ప్రత్యగాత్మయే. అంటే అనంతమగు పరమాత్మ తత్త్వమునకును ఈ ఈ ప్రత్యక్తత్త్వమగు ప్రత్యగాత్మకును అనన్యతను సత్యమని తెలియుటయే. ఇప్పటికి దేవుని జన్మ వృత్తాంతమును, ఆతని ధర్మములను గురించి ఒక అభిప్రాయమును ప్రాప్తింపకొంటిమి. ఈతడు మాయను ఉపాధిగ గ్రహించి ప్రపంచ విషయముల శాసించుచున్నందున ఈశ్వరుడని పరిభాషించుచున్నాము. ఇందుకు ప్రయోజనము ఉపాసకుల నుద్ధరించుట యేనని తెలియగలము.

జాతీశ్వర–నియతీశ్వర భావములు.

ఇపుడు వినోదకరమగు మరొక విషయమును ముచ్చటించుకొందము. అది ఈశ్వర తత్త్వమునందు కల్పింపబడిన జాతి భేదము; మరియు ఆయా జాతీశ్వరులకు నియతములైన (Prescribed) అలంకారములు ఆయుధములు వస్త్ర విశేషములను బట్టి వారిని నియతేశ్వరులుగ వ్యవహరించుటయు విచారింతము.

"శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే"

"ఈశ్వర అల్లా తేరేనాం - సబకో సన్మతి దేరఘురాం"

అను సూక్తులయందలి బోధను 'యదాంతరమ్ న పశ్యామి' అను భావమును

అవగాహన జేసికొని విశ్వసించుటకు పై రెండు పదములను పరిశీలింపవలసి యున్నది. ఏమన — జనసామాన్యమునందు దేవుడన శివుడనియో, విష్ణువనియో, గణపతి యనియో, లేక స్త్రీ రూపమున సంభావించిన- అంబ యనియో, దేవి యనియో, లలిత యనియో భావించి సేవించుట మన అనుభవమునందున్నది. రామకృష్ణాద్యవతారమూర్తులును ఇట్లే దైవతములుగ పూజింపబడుచున్నారు.

Note :— "పుం రూపం వాస్మరేద్దేవిం స్త్రీ రూపం వా విచింత్యయేత్" అను వాక్యానుగుణముగ గాయత్రిని కొందరు స్త్రీమూర్తిగను మరి కొందరు పురుషమూర్తిగను సంభావించి ధ్యానశ్లోకముల రూపొందించుకొని సేవించుచున్నారు. గణేశుని కొందరు పురుషరూపమున సంభావించి వినాయకుడు అని వ్యవహరింప మరికొందరు స్త్రీ రూపమున సంభావించి 'వైనాయకి' యని సేవించుచున్నారు. ఇట్టి స్త్రీరూప విగ్రహములు ఉత్తరహిందూస్థానమున కొన్ని గలవు. పంచవర్ణములతో విలసిల్లు పంచముఖముల గాయత్రి, సద్యోజాతాది పంచముఖములతో విలసిల్లు శివునికి అభిన్న అనన్యతత్త్వమేనని "గాయత్రీ మంత్రః సాక్షాత్ సదా శివపరయేవ" అని కృష్ణపండితుని సంధ్యావందన భాష్యమునందు తెలుపబడియున్నది. ఇది అద్వయ మిథున భావమునకు ప్రమాణవచనమే. మరియు రుద్రాభిషేకానుబద్ధమైన మహాన్యాస పాఠమునందలి శివసంకల్పమున "గాయత్రీ వల్లభాయ నమః" అను అద్వయ మిథున భావ సూచకమగు నామమున్నూ శ్రుతమగుచున్నది. కనుక గాయత్రి ధ్యానమంత్రమున ప్రతిపాదితమైన దైవతము అర్ధనారీశ్వరుడగు సదాశివుడే యను తాత్పర్యము లభించుచున్నది. ఈ స్త్రీ పుం భావములు

స్మార్త వేదాన్తానుసారము ఆభాసికమేగాని తాత్త్వికములుగావు. కృతకములు కల్పితములేగాని సహజములుగావు. వైదిక తాత్త్వికదృష్టికి లింగభేద మసం భావ్యము. కనుక గాయత్రి-సదాశివ తత్త్వములదంపతికి అద్వయ మిథున భావ మున్నదనుటయే అంతరంగికబోధ.

మాయాధిష్ఠిత చైతన్యమునకే ఈశ్వరుడని వ్యవహారము గలదు. ఈయనకే భిన్న నామధేయముల వర్తింపజేసి, శైవ, వైష్ణవ, గాణాపత్యాది జాతి భేదముల గల్పించి పూజించుటచే వీరందరును జాతీశ్వరులుగ (ఒక జాతికి చెందినవారుగ) పరిగణింపబడుచున్నారు. కాగా— వీరి జాతులకు నియతములైన (prescribed) ఆయుధములు, అలంకారములు, వాహనములు మున్నగు వాటియందలి ప్రత్యేకతలను పరిగణించి 'నియతేశ్వరులు' గను వ్యవహరింపబడుచున్నారు. చూడుడు— ఒకరికి కస్తూరీ తిలకం మరొకరికి భస్మరేఖాలంకారము, ఒకరికి పట్టుపుట్టము మరొకరికి పులి చర్మముతో ఆచ్ఛాదనము; ఒకరికి శంఖ చక్రములు మరొకరికి త్రిశూలా యుధము; ఒకరికి గరుడవాహనము మరొకరికి నందివాహనము నియతములుగ నిర్ణయింపబడినందున వీరు నియతేశ్వరులుగ నిర్ణయింపబడుచున్నారు. ఇట్లు దేవునియందు జాతిభేదములు, వేషభేదములు మానవాభీష్టానుసారము నిర్ణ యింపబడి గిరిగీసిన లోకములలో, సింహాసనములపై స్థిరపరుపబడినందున కరుడుగట్టిన మతభేదములకు మూలకారణము లగుచున్నవి. లోకకల్యాణమే సర్వులకు లక్ష్యమైయున్నను, ఎర్ర చొక్కాలో పసుపు చొక్కాలో నియ తములై యున్నందున భేద భావప్రాభవమునకు, సరసమునకు బదులు విరసమునకు, ప్రేమకు బదులు ద్వేషములకు, కారణమై పాషండ భావముల

పాదుకొల్పుచున్నట్లు ఈ జాతీశ్వర నియతీశ్వరులు స్వోత్కర్షకు, ద్వేషభావములకు దోహదము చేయుచున్నారేగాని ఆత్మతత్త్వ వివేక ముద్బుద్ధమగుటకు సహకరించుటలేదు.

ఇంకను ఈ ద్వైతములకు భార్యలు బిడ్డలతో సాంసారిక జీవితము ఈ జీవితమునందు రాగద్వేషములకు లోనై చిత్తచాంచల్యముల ప్రదర్శించు ప్రవృత్తి పొసగుట, ఇట్టి ప్రవృత్తి పురాణముల ముఖమున ప్రశంసింపబడి ప్రచారము పొందుట సర్వులకును విదితమైన విషయమే. ఆత్మకు ఇట్టి ప్రవృత్తితో సమన్వయము పొసగదు, సామరస్యము సమకూరదు. ఆత్మ ఏకైక, కేవల తత్త్వము, రాగద్వేషాది జీవధర్మ రహితము, విశేషణ వివర్జితము (Attribute less) అయినట్టి కేవల నిర్గుణ తత్త్వము. అట్టి ఆత్మతత్త్వమునకు స్త్రీ పురుషాది లింగభేదములుండవు ఇంద్రియములుగాని అవయవములుగాని వుండవు. పొడుగు పొట్టి, ఎరుపు, నలుపు అను లక్షణములుండవు. గీతయందు చెప్పబడినట్లు ఆత్మ "సర్వేంద్రియ గుణాభాసం సర్వేంద్రియ వివర్జితం" అయినట్టిది. (13-14) అనగా సర్వేంద్రియ జ్ఞానేంద్రియములుగాని, అంతరింద్రియమగు మనస్సుగాని లేనట్టిదియు, తాను నిర్గుణమైయుండియు మనోబుద్ధుల యొక్క గుణములచే ప్రకాశించునదియు, త్రిగుణముల యొక్క కార్యములగు సుఖదుఃఖములకు సాక్షిమాత్రముగ నుండునట్టిదియు ఈ సర్వ ప్రపంచమును ధరించునట్టిదియు ఆత్మ. ఇంద్రియములకు సంబంధించిన గోళకములు లేకున్నను సర్వమును చూడగలదు, సర్వమును వినగలదు, స్పర్శాద్యనుభూతుల పొందగలదు అని చెప్పబడుచున్నదిగాని నిర్గుణ నిరుపేక్షిక స్థాయియందు వినుట దేనిని

చూచుట దేనిని స్పృశించుట దేనిని ? అను విషయ వివేకమే ఆత్మతత్వ ప్రబోధకము. కనుక ఆత్మ A mysterious unseen force అని విశ్వసించవచ్చును. అది నిర్గుణము నిరాకారము, నిరంజనము నిష్క్రియము, అచలము, పరిపూర్ణమునగు పరశివ తత్త్వమే. శివతత్త్వమని నంతనే ఆతడు త్రిమూర్తుల యందలి మూర్తిమంతుడుగ ప్రసక్తమగు శివుడని భావింపబడు. ఈ శివుడు మాయను ఉపాధిగాగల ఈశ్వరుడు మాత్రమే. పరశివుడు ఉపాధిరహిత నామరూపరహిత తత్త్వము మాత్రమే. ఆ తత్త్వమే ఆత్మ యను పదమునకు సార్థకమగు అన్వయమును సముచితముగ తెలుపు పరశివ తత్త్వము.

Atma or Parasiva is the Primal and highest level consciousness known as the Unity consciousness which is the Supra conscious unmanifest principle or 'Druk' which is of the subjective aspect of the Tatwam, who at times can conceive himself as the object to his own self. He is the seer and the knower as well as the seen and known object.

పై చెప్పబడిన పరశివుని సహజశక్తియే ఆదిశక్తి. అది పరబ్రహ్మముయొక్క విస్తరముచే సంభవమగును. ఇందు స్పందన ప్రారంభమైనప్పుడు అది చలనమునకు సమర్థమై యుండును. చలనము ఆవిర్భావమునకు కారణము. ఆవిర్భావమునకు త్రిగుణములు ఉపాదానముగ నుపకరించును. కనుక కారణము కార్యముగ విస్తృతమగుటకు ఇదియే నాంది యనవచ్చును. అపుడు ఇదియే సగుణ కారణ బ్రహ్మగ వ్యవహారమునకు వచ్చును.

This is the Cosmic Kinetic creative manifest consciousness. The idealistic theory in metaphysics explains all phenomena on the basis of consciousness only, where as mate ialism asserts the primacy of matter or mass for creation. This is the fundamental difference between the two significant words 'Idealism and materialism,' This is a note worthy point for the elucidation and comprehension of the tenets in philosophy and the metaphysical Atma tatwa. A second note worthy point is that the word 'phenomenon' means a natural event but, not the hidden force by which the event was caused. The aim of metaphysics is to comprehend and experience the 1st cause of the phenomenon (ie) the causal principle Atman or Bramhan. Creation begins when Audi Sakti becomes two — the Spirit and matter An extra Cosmic God Can possibly be conceived only when the idea of a world takes shape. What exists otherwise is the Atma Tatwa only in its integral Poorna Bhavam. The Cosmic Kinetic creative chaitanyam is therefore adored as God or 'Devudu' in different shapes of manifestations quite consistently with the differing individual predilictions. Thus have incidiously crept in Idoletry, Zooletry and tombetry to achive personal aspirations and the realisation of Atma tatwa has been receding into the back ground.

తాత్పర్యము :— సగుణభావము పొందిన చైతన్యమునకు ప్రపంచముయొక్క ఉనికి స్ఫురింప, సృష్టికర్తయగు నొక మానవాతీత శక్తిమంతుడు కూడ సంభావింపబడి—దేవుని పుట్టుకయు ప్రసక్తమయ్యెను.

దృక్ - దృశ్యములు

దృక్ అనగా చూచునది. కనుక ఇది జ్ఞానస్వరూపము. దృశ్యమన చూడబడునది లేక తెలిసికొనబడునది; కనుక జడమని చెప్పబడుచున్నది. ఐనను చైతన్యాంశ స్వల్పశాతమునకూడ లేనట్టి కేవల జడమనునది ఉండుట అసంభవము. దృక్ అగు తత్త్వము తనకుతానే దృశ్యముగ సంభవమగుట మాయాశక్తియొక్క ప్రభావమువల్లనేనని గుర్తుంచుకొనవలయును. ఇదియే శాస్త్రహృదయము. ఈ అంశము అతి గుహ్యమైనది. ఈ భావము అవగాహనగాని వారికి అద్వైతభావము అగమ్యగోచరమే యగును. అంతే- దృశ్యముగ, జడముగ, కనుక అసత్పదార్థముగ పరిగణింపబడు ఈ ప్రపంచము, దృక్ లేక జ్ఞానము అనబడు సదాత్మక తత్త్వమునకు అనన్యమని- కనుకనే "జగద్బ్రహ్మ" అను అనుభూతిని పొందుటకు సాధనయే కర్తవ్యమనియు చెప్పబడినది. The phenomenal jagat is the objective aspect of the Atma. The self, serving as the object to its' own self, Constitutes Vimarsa in sakta sidhanta and the subjective aspect or the seer is known as Prakasam or knowledge Absolute. Thus the self with its two aspects constitutes the integral whole or 'Poornam' of the Advaita school. This idea lends support to the existence of Swagatha Bheda Bhavam in the Saguna Bramha State. This is the fundamental which is quite in conformity with the principle of polarity in modern Physics, and the Ardha Naareeswara in Metaphysics.

"పూర్ణమదః పూర్ణమిదం" అను శ్రుతి వాక్యానుసారము దృక్-దృశ్యములు రెండును తానే యగు ఆత్మతత్త్వమునకు స్త్రీ పురుషాది లింగ భేదములుగాని, నేత్రశ్రోత్రాదీంద్రియములుగాని, వాటికి సాధనములగు గోళకములుగాని ఉండవు. కరచరణాది అవయవము లుండవు. ఆయుధ ములుగాని అలంకారములుగాని ఉండవు. పూర్వము ఆత్మతత్త్వమునుగురించి గ్రామఫోను రికార్డుకై చేసిన ప్రసంగములో మహాత్మగాంధిగారు "It is a mysterious unseen force" అని చెప్పినట్లు అది కేవలం శక్తి సంభ రితమగు ప్రజ్ఞానమే. ఇది ఇంద్రియగోచరము గాదు. దీనిని వాక్కుతో నిర్వచింప వలనుపడదు; ప్రాకృతమగు మనస్సుచే సంభావింపబడదు; కేవలం అనుభూతికిమాత్రమే అనువగు తత్త్వము. అట్టి అనుభూతి సిద్ధించు వరకును ద్వైతభావము తొలగిపోదు. అద్వైతము అను పదము అనుప పన్నము. ఆత్మతత్త్వ సిద్ధియే అద్వైత భావము.

ఇంతవరకును ఈ సృష్టియైన జగత్తుకు మాయాధిష్ఠిత చైతన్యరూపు డగు ఈశ్వరుని, ఆయనకు ప్రాప్తించిన జాతిభేదములను నియతమైన వేష భాషలను విశ్లేషించితిమి. కాగా, ఈ సృష్టికి పూర్వము జడ స్వరూపమో చైతన్యస్వరూపమో అగు ఉపాదానపదార్థ మొకటి యుండెనా లేక శూన్యము నుండే ఈ జగత్తు ప్రభవించెనా ?

జగదుత్పత్తికి ఉపాదాన మేది ? యన —

"సదేవసోమ్యే ఇదమగ్ర ఆసీత్ । ఏకమేవాఽద్వితీయం" అను శ్రుతి వాక్యానుసారము అనాదినుండియు, సనాతనమైయుండియున్న అనంత, అచల, పరిపూర్ణ తత్త్వ మొకటి యుండెను. అది మరొక భావపదార్థమునకు

ఉనికి కల్పింప వీలుపడని పూర్ణము సమగ్రమునగు కేవల సత్పదార్థము. కనుకనే అప్పటికిని మరెప్పటికిని తాత్త్వికమగు మరొక పదార్థమున కునికి యుండుట అసంభావ్యము. అందువలన ఈ సృష్టికి పూర్వమున్న సనాతన తత్త్వమే "సత్". అదియే 'ఆత్మతత్త్వము'. అదియే పశ్చాదాత్మ. పశ్చాత్ అనగా తరువాత. దేని తర్వాత అందురా ? కర్మయోగముచే చిత్తమాలిన్యముల ప్రక్షాళనముజేసి జ్ఞానయోగముచే సత్ స్వరూప మెట్టిదో అవగాహనము పొంది, అంతర్ముఖుడై, అమనస్కుడైనవానికి సిద్ధించునట్టిదే ఆత్మతత్త్వ స్వరూపసిద్ధి. అదే పశ్చాదాత్మ.

పశ్చాదాత్మ అనంతము అపారము అనగా దీనికి అంతులేదు హద్దులు లేవు; పాలించుటకు లోకములుగాని, ఆవాసమునకు పురములు అంతఃపురములుగాని యుండవు ఈతడు కొబ్బరికాయలు కోరడు, ఫలప్రదానముల జేయడు; కోరిన కోర్కెల తీర్చడు; పెట్టినవారియెడల దయాదాక్షిణ్యము లుండవు, పెట్టనివారియెడల ద్వేషభావము గలుగదు. మన మెంత స్తుతించినా ఆతడు మౌనవ్యాఖ్యతో చిన్ముద్ర సూచనతో చెప్పున దొక్కటే—పారమార్థిక క్షేత్రమున వ్యవసాయాత్మక కృషి సల్పుము, జ్ఞానఫలమును నీవే సృష్టింపగలవు, పదిమందికి పంచి ఇవ్వనూగలవు అనగా నాడిన్య ధర్మముల పొందగలవు. ఈకృషి ఎట్టి దందువా ? ఆత్మతత్త్వ విచారణయే; విచారణకు విధాన మెట్లందువా ? కస్త్వం = నీవు ఎవరివి; కోహం = నేను ఎవరిని ? కుత ఆయాతా ? = ఎట్టు రూపొంది ఇచ్చటికి వచ్చితివి ? కుత్రగమిష్యామి = ఏది లక్ష్యము ఏది గమ్యము ? ఎచటికి పోవుట ? అను విషయముల గురువేదాంతవాక్య శ్రవణములచేతను,

మననము చేయుట, నిదిధ్యాసనము చేతను గ్రహింపవలయును. ఇందుకు సాధనములు, గీతయందు ప్రధానముగ ప్రవదింపబడిన కర్మనిష్ఠ, జ్ఞాననిష్ఠలే. పతంజలి ప్రవచించిన అష్టాంగ యోగనిష్ఠ అనుబంధ ప్రయోజనకారి మాత్రమేనని జ్ఞాననిష్ఠను విశ్వసించిన పెద్దలందరుగాని- నా అనుభవములో ఈ అష్టాంగ యోగపూర్వక రాజయోగము అత్యంత ఆవశ్యకము, ఆచరణీయమును ఈ సాధన లేనివారికి అమనస్కస్థాయి అసాధ్యము, అసంభవమేనని విశ్వసింతును.

సాంఖ్యమున జ్ఞానబోధ యనియే పండితులు ప్రవచింతురు. కానీ, జగన్నిర్మాణము 25 తత్త్వములచే జరుగుచున్నదని సాంఖ్యులు, 36 తత్త్వములతో జరుగుచున్నదని శాక్తేయులును తెలుపుచున్నారు. నిర్మాణాత్మక తత్త్వముల సంఖ్యను దెలుపుచున్నది గనుక ఈ శాస్త్రమునూ సాంఖ్యమనియే వ్యవహారమునందున్నది. దీనికి కపిలసాంఖ్య మని ప్రసిద్ధనామము. దీనిని గీతయందు భగవాను డిట్లు నిర్వచించి యున్నాడు.

శ్లో॥ భూమి రాపోఽనలో వాయుః ఖం మనో బుద్ధి రేవచ
అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతి రష్టధా (7-4)

అని పృథివ్యాది పంచభూత తన్మాత్రలను, మనస్సు, దానికి కారణమగు అహంకారము, అహంకారమునకు కారణమగు మహత్తున్ను కలిపి ఇవి ఎనిమిది విధములగు నాప్రకృతులని ఏడవ అధ్యాయమున భగవానుడే చెప్పి యున్నందున దీని విచారణ ఆవశ్యకమని ఇది తెలియనివారికి నిత్యానిత్య వస్తువివేకము ప్రాప్తించదనియు గ్రహింపవలసి యున్నది.

ఇది తెలిసిన పిమ్మటనే—

శ్లో॥ జ్ఞానం తేఽహం స విజ్ఞాన మిదం వక్ష్యా మ్యశేషతః
యత్ జ్ఞాత్వా నేహ భూయోఽన్యత్ జ్ఞాతవ్య మవశిష్యతే. (7-2)

రించును. 2. ఈ క్షేత్రజ్ఞతత్త్వమును ఏకాత్మరూపముగ పరతత్త్వముగ దెలిసుకొన సహకరించును.

ఇక ప్రాగాత్మ విషయ విచారణ జేయుదము.

'ప్రాక్'- అనగా ముందు. దేనికి ముందు? అష్టాంగ యోగ సాధనతో అవిద్యా అస్మితాది చిత్తమాలిన్యముల పోగొట్టుకొనుటకు ముందున్నట్టి, అజ్ఞానస్థితియందలి ఆత్మ. ఈతడే జీవాత్మ. కనుక ఆత్మతత్త్వ మీమాంసచే జ్ఞానతత్త్వముగ అనుభూతి పొందదగినది పశ్చాదాత్మ. జ్ఞానమీమాంసకు పూర్వము అజ్ఞాన భూమికయందు వ్యవహరింపబడునది ప్రాగాత్మయనియు తాత్పర్యము. పశ్చాదాత్మ సత్యజ్ఞానానంద స్వరూపుడనుట పారిభాషిక ప్రవచనము. ఈతడు "పూర్ణాత్పురుషః" అను శ్రుతివాక్యముచే— "అదః (అది) - ఇదం (ఇది)" అను రెంటి విషయక జ్ఞానముచే పూర్ణత్వమును ప్రకటించును. ఎవ్వరా పూర్ణపురుషుడు అందురా? 'ఆయన ఆయనే'— స్వస్థుడు. అనగా స్వస్వరూపమునందే స్థితమై యుండువాడు—the thing in itself or the substratum అగుచో- ఈ అచల, నిర్గుణ, నిష్క్రియాత్మక, కర్తృత్వరహిత, తత్త్వమునుండి, ఈ సృష్టియు, దానిని ప్రవర్తింపజేయ, నొక ఈశ్వరుడును ఎట్లు సంభవమయ్యెను? అన- అట్టి అచల తత్త్వమునందొకప్పుడు "తదైక్షత బహుస్యాం ప్రజాయేయేతి" అను స్పందన అకర్తృకముగ సంభవముకాగా చలనము ప్రాప్తించెను. చలనము, ఆవిష్కరణ హేతువగును గనుక సృష్టి సంభవమయ్యెను. ఇది నానాత్వ పూర్వకము. ఈ నానాత్వమును పాలించుటకు దేవుడు సంభవమయ్యెను. సృష్టికి ఈతడు నిమిత్తకారణముకాగా (intelligent cause) త్రిగుణాత్మక

మగు మాయ పదార్థమునకు చెందినది గనుక ఉపాదానకారణమై పలువిధముల పరిణమింప ఈ దృశ్యప్రపంచము ప్రాప్తించినది. ప్రపంచమన చక్కగా పంచీకరింపబడి మరల పంచీకరణ ప్రక్రియచే ప్రాప్తించినట్టిదని భావము. ఈ నానాత్వమును అనుస్యూతముగ సృష్టించుచు పాలించుచు లయింప జేయుచు, జీవుల కర్మఫలానుభవముల ననుభవింపజేయుటకు దేవుడు సంభవ మయ్యెను. ఈతడే మాయావచ్ఛిన్నుడగు ఈశ్వరుడు. ఇది జీవేశ్వర జగత్తత్త్వముల చరిత్ర.

ఇట్లు ఈ తత్త్వములు మూటికిని అధిష్ఠానమగు ఆత్మతత్త్వమును శాస్త్రదృష్ట్యా అవగాహన జేసికొనుటకు పరిశీలింపవలసిన విధానములు :

1. అవస్థాత్రయ వివేకము
2. ప్రత్యభిజ్ఞా విధానము
3. మాయావాద వివేకము.

I. అవస్థాత్రయ వివేకము : అవస్థాత్రయ మంటే 1. మనం మెలకువతోయుండి లోకవ్యవహారముల నిర్వహించుచుండుట. 2. స్వప్నా వస్థ అంటే కలగనునప్పుడుండే స్థితి. దీనియందు పదార్థములున్నట్లే కని పించుతవిగాని రాశిరూపమున అనుభూతి నివ్వవు. తెలివి యుంటుండిగాని, అది మెలకువ అనగా జాగ్రత్తునందలి తెలివి వంటిదిగాదు. 3. సుషుప్త్య వస్థ అంటే ఘాఢమైన నిద్రయందలి స్థితి.

ఈ చెప్పబడిన మూడవస్థలు మన నిత్యజీవితమునందు అనుసరిన మున్నా అనుభవమునకు వస్తూవుంటవి గనుక— వీటిని ప్రాతిపదికగ తీసుకుని రాజగుహ్యమగు రాజవిద్యను సిద్ధాంతరీత్యా గ్రహించుట కనువగు చున్నది. ఈ అవస్థాత్రయ పరామర్శకు ఆత్మస్వరూపము సూచితమగుటయే ప్రయోజనము; విచారింతము.

అవస్థాత్రయ వివేకమునకు పునాదులు మాండూక్యోపనిషత్తునందు వేయబడియున్నవి. ఇందు పరమాత్మకు పాదచతుష్టయమును విశ్లేషణతో వివేచించి బోధనాసౌకర్యమునకుగాను పొందుపరచబడినవి. ఈబోధ పరమాత్మ స్వరూపబోధకము. దీనికి సహకారబోధగ బ్రహ్మప్రతిపాదకమగు ప్రణవముకూడ పాదచతుష్టయ కల్పనతో అభివర్ణింపబడియుండు టొక సాధనముగ సహకరించుచున్నది.

ప్రణవప్రతిపాదక చైతన్యమునకు నాలుగు దశలు కలవనియు, ఈ దశలపై ఆధిపత్యము వహించు చైతన్యము విశ్వ, తైజస, ప్రాజ్ఞ, తురీయ స్థాయిలలో ప్రవృత్తి సాగించుచుండుననియు మాండూక్యబోధ

1. జాగ్రదవస్థాభిమానియైన జీవాత్మను బ్రహ్మమునకు మొదటి పాద మనిరి. ఈతడే విశ్వుడు లేక వైశ్వానరుడు. ఇది వ్యష్టిని పరిగణించి నప్పటి పేరు. సమష్టిని (జాగ్రదవస్థను స్థూలదేహమును) పరిగణించినప్పుడు ఈతడే విరాట్ అని వ్యవహరింపబడును. ఎవ్వడీ స్థూలప్రపంచ భోక్తయై యున్నాడో అంటే దానిని అనుభవించుచు తెలిసికొనుచున్నాడో ఆతడే విశ్వుడు లేక వైశ్వానరుడు.

2. స్వప్నావస్థయందు సూక్ష్మశరీరాభిమానియైన జీవాత్మను తైజసు డనిరి. తేజస్సంబంధమగు పదార్థముతో రూపొందిన దేహియని భావము. సమష్టిస్వరూపమునందతడు హిరణ్యగర్భు డనబడుచున్నాడు. హిరణ్యమన బంగారము గాదు, ఇచట జ్ఞానమని అన్వయించవలెను. స్వరూపతః సూక్ష్మ శరీరి, స్వభావతః జ్ఞానసంభరితుడు కనుకనే హిరణ్యగర్భుడని వ్యవహారము. సూక్ష్మశరీరమునందు సమస్తమునకును నియంత, జ్ఞాత, భోక్తయునగు నీతడే పరమాత్మకు రెండవ పాదముగ పేర్కొనబడినాడు.

3 ప్రగాఢనిద్రయందు (సుషుప్తియందు) కారణశరీరాభిమానియై-స్థూలసూక్ష్మజగత్తులయందు విశ్వతైజస నామములతో తాను పొందిన అనుభూతుల నిపుడు పొందకయే, తన ఉనికికి సరియగు సుఖానుభూతినిమాత్రము పొందుచుండు స్థితియే సుషుప్తి. ఈస్థితియం దాతనిపేరు ప్రాజ్ఞుడు. జగత్తు యొక్క కారణస్థితియగు ప్రళయకాలమున కలుగు అనుభూతికి తుల్యమగు అనుభవమునుమాత్రమే ఈతడు పొందుచుండును. జగత్తునందలి నామ రూపము లీతడికి వ్యక్తముగావు. ఇట్టి ప్రకృతి ఎవనికి ఉపాధిగ సంభవ మగుచున్నదో అట్టి యీప్రాజ్ఞుడే పూర్ణబ్రహ్మకు మూడవ పాదమని దెల్పిరి.

ఈ బోధకు కొలికిపూసవంటి సందేశమేమన— ఇచట ప్రతిపాద్యమైన పరబ్రహ్మకు, ప్రతిపాదకమైన ప్రణవమునకును అనన్యత అనగా, తాదాత్మ్యభావము నారూఢము జేసికొనుటయే.

పరబ్రహ్మముయొక్క స్వరూపనిరూపణమును జేసి తెలుపుటకై ఆయన అభివ్యక్తి విధాన భేదములను దృష్టియందుంచుకొని శ్రుతులు ఆయనకు నాలుగుపాదము లున్నట్లభివర్ణించిరి.

సర్వజ్ఞత్వము అనబడు ప్రజ్ఞచే సర్వదా సంభరితుడైయున్నందున ప్రాజ్ఞపదము పరమేశ్వరునకును అన్వయమగుచున్నది. సుషుప్తియందలి వ్యష్టియగు ప్రాజ్ఞుడే సమష్టిస్థాయియందు అవ్యాకృతుడనబడు చున్నాడు. కాగా, తురీయుడన చైతన్యస్వరూపమున ప్రకాశించు తత్త్వము. ఇది సంప్రజ్ఞాత సమాధిస్థాయి. అసంప్రజ్ఞాత లేక నిర్బీజస్థాయియందు యీతడు కేవల పరబ్రహ్మానుభూతియే యగును.

ప్రణవము అ-ఉ-మ అను మూడక్షరములు లేక మాత్రలతో (శబ్ద విశేషములు లేక syllables) ప్రవచింపబడుచున్నందున "ఓమిత్యేకాక్షరం బ్రహ్మ" అను శ్రుతివాక్యమున కనుగుణముగ ఆమూడును ఏకాక్షరముగనే ప్రవచింపబడుచున్నది. ఇది కేవలం బ్రహ్మప్రతిపాదకమనియు, వాగ్రూప ముగ పరిగణించినయెడల. "తస్యవాచకః ప్రణవః" (దాని పేరు ప్రణవము) అని శ్రుతివాక్యము నిర్ధారించినది. పరావాక్కే పర, పశ్యంతి, మధ్యమ, వైఖరి అనబడు స్థూలరూపానుక్రమములో ఈ నామరూపాత్మకప్రపంచముగ నభివ్యక్తమగుచున్నది. ఈ క్రమములో కడపట ప్రాప్తించనగునదియే తురీయము లేక మాత్రారహితమైన నాల్గవస్థాయి. కనుకనే ఓం! అను నొక అక్షరము బ్రహ్మప్రతిపాదక మగుచున్నదనియు మాండూక్యమునందలి పరమబోధ. ఇందుగల 12 మంత్రములకును శ్రీ గౌడపాద గురుదేవులు రచించిన కారికలు అద్వైతసిద్ధాంత మూలసూత్ర బోధకములుగ పరిగణనకు వచ్చి మాన్యములైనవి.

ఇట్టి విశిష్టగ్రంథమగు మాండూక్యమునగల తత్త్వసారమును గ్రహించిన, ఆత్మతత్త్వనిరూపణకు మనకు ప్రాతిపదికగ గ్రహింపబడిన అవస్థాత్రయము యొక్క ఔచిత్యము అవగాహనకు రాగలదు. ఎట్లన— ప్రణవ ప్రతిపాద్యచైతన్యమున జాగ్రత్తు, స్వప్నము, సుషుప్తి, తురీయము అను దశలు నాలుగసి గ్రహించి- ఇందు మొదటి మూడు దశలయందును ఆయా దశ నభిమానించి, ఆధిపత్యమువహించు చైతన్యపురుషుడు, విశ్వ, తైజస, ప్రాజ్ఞ నామ రూపములతో ఈ విశ్వమునందలి వ్యవహార నిర్వహణము జరుపుచుండు రనుటయే గ్రాహ్యాంశము.

ఈ అవస్థాత్రయవిషయము సామాన్యముగ ప్రతి వేదాన్త ప్రకరణ గ్రంథమునందును సమకూర్చబడియే యున్నది. ఐనను మాండూక్యము నందు ప్రణవప్రతిపాద్యచైతన్యమున జాగ్రత్స్వప్నసుషుప్తి తురీయములను నాలుగు దశలను వివరించి, ఆయా దశలయందాధిపత్యము వహించు విశ్వ, తైజస, ప్రాజ్ఞ, తురీయ రూపములతో తెలియబడునట్టి వారందరు ఒకే స్వరూపమునకు చెందిన అంశలుమాత్రమే ననియు నిర్దేశించి తెలుపబడినది. ఇచ్చటి ప్రతిపాద్య ప్రతిపాదితములగు పరబ్రహ్మకును, ప్రణవమునకును అనన్యతాభావమున్ను సిద్ధాంతీకరింపబడియున్నది. ఇందు తురీయము ప్రపంచోపశమరూపమైన శివుడే యనియు ప్రస్ఫుటించి తెలిపియుండిరి. ఈస్థాయికి పూర్వము ప్రసక్తమైన విశ్వ, తైజస, ప్రాజ్ఞ రూపములతో వ్యవహరింపబడిన తత్త్వములును ఆ పరమపురుషుడగు పూర్ణబ్రహ్మయే ననియు మాండూక్య బోధ. కనుక ఆత్మ యనునది స్వరూపతః ఒకే ఒక తత్త్వమని పరమార్థతః పర్యవసించినది. ఓంకారము బ్రహ్మముయొక్క నామమగుటచే ఆయనకు భిన్నమైనది గాదు. కాగా, ఈ రెంటికినిగల సంబంధము వాగర్థములకు గల సంబంధమే. అనగా, పరమాత్మయను పరతత్త్వమునకు ఓంకార మభిధేయము మాత్రమే. ఓంకారమునకును పరమాత్మకును నాల్గు నాల్గు పాదముల విశ్లేషణతో వివరించి చేయబడిన తులనాత్మకబోధయే మాండూక్యమునందలి విశిష్టత.

ఈ చర్యయందలి తాత్పర్య మేమన— దేహధారులకు నిత్యము ప్రాప్తించు అవస్థాత్రయమునందనుభూతులబొందు జీవచైతన్యము భిన్న భిన్న నామరూపములతో పేర్కొనబడియున్నను అన్నింటియందును సూత్రప్రాయముగనున్న ఆత్మతత్త్వము మాత్రము ఒకటే ననుట.

ఇక ఈ త్రివిధ అవస్థలయందును ప్రాప్తించు ప్రవృత్తులు అను భూతులను పరిశీలింతము.

ఇపుడు ఈ మూడవస్థల యందలి ప్రవృత్తి పద్ధతులను వివేచించుదము.

1. జాగ్రదవస్థ : ఇది ఇంద్రియముల మాధ్యమముతో బాహ్య విషయముల గ్రహించు స్థితి. చూచుట, వినుట, రుచి నెరుంగుట, స్పృశించి గ్రహించుట, వాసనజూచుట అనునవి.

పంచ జ్ఞానేంద్రియముల కార్యములు. ఈ కార్యములచే దృశ్యము యొక్క స్వరూప స్వభావముల జ్ఞానముపొంది, దానిని మనస్సునకు బుద్ధికి నివేదించుటయే లక్ష్యముగ దెలియబడుచున్నది. ఇది ప్రధానముగ స్థూల శరీరమునకు సంబంధించినది. దీని నభిమానించు దేహి విశ్వు డనబడును.

2. స్వప్నావస్థయందు ఆత్మ సూక్ష్మశరీరము నభిమానించును. ఈ యవస్థలో ఇంద్రియము లుపసంహృతములై బాహ్యప్రపంచ విషయముల గ్రహింపనేరవు. కానీ తనకు అంతరమగు మరొక ప్రపంచము సృష్టియై లోకవ్యవహారములు జరుగుచున్నట్లే యుండును. విమానముపై విదేశ సంచారముల జేయటం, మేడ ఎక్కటం, సంతోషపడటం, కాలుజారి పడటం, ఆస్పత్రికివెళ్ళటం. వేదనకు దుఃఖపడటం, సర్వము జాగ్రత్తునందు వలెనే నుండును. కాని, ఇవి నిజముగావు, స్థిరముగావు. కేవలం మానసికోత్తేజమువలన ప్రాప్తించు దృశ్యములే గనుక, మెలకువ వచ్చినంతనే అవి మాయమగును. కాని, జగత్తునందలి దృశ్యములు స్థిరముగా నుండునట్లు స్వప్నమునందలివి ఉండవందుననే జాగ్రత్ స్వప్నములు విభజించి తెలియ

బడుచున్నవి. స్వప్నావస్థయందు కొన్ని గమనీయములగు విషయము లున్నవి. ఏమన —

a) ఈ సుఖదుఃఖముల ననుభవించువాడే ఆ అనుభూతులకు సాక్షిగా నుండుట.

b) ఘన పదార్థములగు ఇటుక, సిమెంటు, ఇనుము మున్నగునవి లేకున్నను అందలి భవనములు వాటివల్లనే నిర్మింపబడినట్లుండుట, అంటే రాశిభౌతికముగ లేకున్నను ఉన్నట్లే స్ఫూర్తినిచ్చుట.

c) కలగనునాతడు, జాగ్రత్తునందున్నవానివలె ఆ దృశ్యములు, అనుభూతు లన్నియు సత్యములేనని విశ్వసించునుగాని అవి మిథ్యామాత్రములే యని సంభావింపడు.

వింతగాదోచు ఈమూడు విషయములును స్వప్నావస్థకు, తత్త్వశాస్త్రమునందు ప్రముఖస్థానము కల్పించుచున్నవి. ఎట్లన— నిద్రనుండి మెలకువరాగానే స్వప్నజగత్తునందలి పురుషునకు ఆ జగత్తు లేకుండ పోవునట్లు- జాగ్రత్తునందలి వారికినీ బ్రహ్మజ్ఞానము అనుభూతి అయినంతనే ఈ జాగ్రత్ప్రపంచము రాశిరూపమున గోచరించుచు రాశి (పదార్థము-matter) యొక్క లక్షణముల (properties of matter) ప్రదర్శించుచున్నను, ఇది లేనిదేయని అంటే- మిథ్యామాత్రముగ తెలియబడునని బోధించుట కుపకరించుటయే స్వప్నావస్థయొక్క ప్రయోజనము. వేదాంతశాస్త్రమున ప్రముఖముగ స్వప్నావస్థ ప్రసక్తమగుటకు కారణమును. N. B. : జ్ఞానికి దృశ్యప్రపంచము నిత్యసత్యము గాదను తాత్త్వికబోధను మనము గ్రహింపవచ్చునుగాని, అసలు దృశ్యముయొక్క స్వరూపనాశము సంభవము గాదనియు, జ్ఞానికిదక్క మిగిలిన అజ్ఞానులందరకు అది అట్లే యుండుననియు అనుభవమున తెలియబడుచున్నది. ఇది మననయోగ్యమగు విషయము.

ఇక తెలియవలసిన విషయమేమన— స్థూలశరీరాధిష్ఠితుడై, జాగ్రదవస్థయందు విశ్వుడను పేరుతో వ్యవహరింపబడు నాతడును, సూక్ష్మశరీరాభిమానియై స్వప్నప్రపంచమున తైజసుడను పేరుతో వ్యవహరింపబడు పురుషుడును సుషుప్తియందు వ్యవహరించు ప్రాజ్ఞుడును వేరువేరా ? లేక ఒక్కడేనా ? అని. అవస్థాభేదములబట్టియు, వారభిమానించు స్థూల, సూక్ష్మ, కారణ శరీరభేదములబట్టియు పేర్లు వేరై యున్నను, నిస్సందేహముగ ముగ్గురును సాజాత్య, అనన్య, ఏకైక తత్త్వమునకు చెందినవారనుటయే అవస్థాత్రయ విచారణకు ప్రయోజనము.

జాగ్రదవస్థయందున్నప్పుడు స్వప్నప్రపంచముగాని అందు వ్యవహరించు సూక్ష్మశరీరముగాని లేనివే అయినట్లు, స్వప్నావస్థయందు జాగ్రత్ప్రపంచముగాని అందు వ్యవహరించు స్థూలశరీరముగాని లేనివే అగుచున్నవి. ఇట్లు జాగ్రత్స్వప్నములు రెండును ఒకటి వ్యవహారమునందున్నప్పుడు రెండవది అద్రష్టకు లేనిదై ఇతరేతర మిథ్యాసంపాదకము లగుచున్నవి. ఆత్మ అనబడు జ్ఞానరూపతత్త్వము అనన్య అనంతతత్త్వ మగుటయే ఈ విచారణకు మౌలికమగు గ్రాహ్యాంశము. అవస్థాత్రయమునందు ఆత్మ సాక్షిమాత్రుడే నను సిద్ధాంతమున్ను నిర్ధారింపబడుచున్నది. పరమాత్మకు పైస్థాయి చైతన్య స్వరూపమగు పరబ్రహ్మమునకు మాత్రము ఈ సాక్షిత్వము సమన్వయింపబడజాలదని నా అభిప్రాయము. ఆత్మాశ్రయ (subjective) దృష్టితోగాక వస్త్వాశ్రయదృష్టితో తనకుతానే సాక్షి కాగలడు. వస్త్వాశ్రయ దృష్టి కలుగని ఆత్మకు సాక్షితత్త్వ మెట్లు పపన్నమగును ?

3. సుషుప్త్యవస్థ : అనగా గాఢనిద్రావస్థ. ఇందు ఇంద్రియములేగాక మనస్సుకూడ ఉపసంహృతమైయుండును. కనుక చిత్తవృత్తులు

సంభవముగావు. అందుచే ఆనందానుభూతిమాత్రమే సంభవమగును. ఈ ఆనందానుభూతి సుషుప్త్యనంతరం స్మృతిమాత్రమై యుండును. ఈ అవస్థ యందు జాగ్రత్స్వప్న ప్రపంచములు రెండును లేనివే యగును. ఈ అవస్థలు మూటియందును ఆత్మయగు "నేను" మాత్రము అనుస్యూతముగ సాక్షియై ఉనికి గలిగియుండు ఏకైక తత్త్వమని తాత్పర్యము.

పై భావములను శ్రీ విద్యారణ్యుడు పంచదశిలోని తత్త్వవివేక ప్రకరణమున ఆత్మతత్త్వమునకు వర్తించి ఇట్లు బోధించెను.

శ్లో॥ శబ్దస్పర్శాదయోవేద్యాః వైచిత్ర్యాజ్జాగరేపృథక్ ।
తతోవిభక్తా తత్సంవిదైకరూప్యా నభిద్యతే ॥

శ్లో॥ తథా స్వప్నేఽత్రవేద్యంతు నస్థిరం జాగరేస్థిరమ్ ।
తద్భేదోఽతస్తయో స్సంవిదేకరూపా నభిద్యతే ॥

శ్లో॥ సుప్తోత్థితస్య సౌషుప్తమో బోధో భవేత్స్మృతిః ।
సచావబుద్ధ విషయంఽన బుద్ధం తత్తదా తమః ॥

శ్లో॥ న బోధ విషయాద్భిన్నో న బోధాత్స్వప్న బోధవత్ ।
ఏవం స్థానత్రయేఽప్యేకా సంవిత్త ద్వద్దినాంతరే ॥

శ్లో॥ మాసాబ్ద యుగకల్పేషు గతాగమ్యేష్వనేకధా ।
నొదేతినాస్తమేద్యేకా సంవిదేషా స్వయంప్రభా ॥

పై ఈ శ్లోకముల భావములు మన వైనందిన జీవితమునందు అనుస్యూతముగ సంభవమగు అవస్థాత్రయ భావముల కాలంబనమును సంతరించియిచ్చుచున్నవి. పరిశీలింతము.

శ్లో. 1. జాగ్రత్ స్థితియందు వైచిత్ర్యమువలన శబ్దస్పర్శాదులు వేరుగా తెలియబడవలసి యున్నవి. వాటికన్న భిన్నమైన "తత్" జ్ఞానం "సంవిత్" ఏకాకారముగ భాసమగుచున్నందున వాటికన్న వేరుకాదు.

శ్లో. 2. అట్లే స్వప్నావస్థయందు దృశ్యమానమగు వస్తుజాలమున్న స్థిరమే. స్థిరత్వ అస్థిరత్వ లక్షణరూపమైన భేదము వానియందున్నది. సంవిత్ - అనగా జ్ఞానముమాత్రము ఏకాకారమే, భిన్నము కానేరదు.

శ్లో. 3. నిద్రనుండి లేచినవానికి సుషుప్తి కాలమందలి జ్ఞానము యొక్క బోధ స్మృతిరూపముగ కలుగుచుండును. ఆ స్మృతి అనుభూతి విషయమై అజ్ఞానమును విషయముగా గలిగిన దగుచున్నది. అందుచే సుషుప్తిసమయమున ఏమియు తెలియబడలేదను అజ్ఞానము అవబుద్ధమగు చున్నది.

శ్లో.4. సుషుప్తియందు అజ్ఞానమును విషయముగజేసికొని ఆబోధ సంవిత్ జ్ఞేయాజ్ఞానముకన్న వేరైనది. స్వప్నమునందు విషయములను తెలిసికొను జ్ఞాతృరూపమగు సంవిత్‌వలెనే మరొక జ్ఞానమునందు వేరుగాదు. ఈవిధముగ జాగ్రదాద్యవస్థలు మూటియందును జ్ఞాతమగు సంవిత్ ఒక్కటియే. అట్లే దినాంతరమందుగూడ జ్ఞాతమగు సంవిత్ ఒక్కటియే.

శ్లో. 5. బహువిధములైనట్టి భూతభవిష్యత్కాలికములగు మాస, అబ్ద, యుగ, కల్పములందుకూడా జ్ఞాత (సంవిత్) ఒకడే. అది అస్తమించదు, ఉదయించదు. అది స్వయంప్రభ. సర్వకాలములయందును ఉనికిగల తత్త్వమే ఆత్మ.

ఇప్పటికి అవస్థాత్రయ ప్రాతిపదికతో ఆత్మతత్త్వమును కొంత గ్రహించితిమి. ఇక ప్రత్యభిజ్ఞాదృష్టితో మరికొంత గ్రహింతము.

ప్రతి సిద్ధాంతమునకును ప్రమాణవచన మవసరము. కనుక ఉపనిషద్వాణి ప్రమాణముతో ఆత్మతత్త్వమును నిర్ధారింతము. మన వ్యావహారికానుభవమును బలపరచుకొందము.

1. ఉపనిషద్వాణి - ఆత్మతత్త్వము

శ్లో॥ యచ్చాప్నోతి యదాదత్తే యచ్చాత్తి విషయానిహ ।
యచ్చాస్య సంతతో భావః తస్మాదాత్మేతి కథ్యతే ॥
(కఠ - శంకరభాష్యము)

ఇది ఆత్మతత్త్వమును సుస్పష్టముచేయు నిర్వచనము. వ్యుత్పత్త్యర్థముల ననుసరించి చెప్పబడినందున సుబోధకము సుగ్రాహ్యముగ నున్నది. పరిశీలింతము.

1. ఆప్నోతి ఇతి ఆత్మా : ఆప్నోతి యన పొందునది. దేనిని పొందుట ? అన- నిద్రాకాలమున అంతఃకరణ వృత్తుల నుపసంహృతము జేసికొని, తిరోభావ విధానమున అజ్ఞానము పొందునది ఆత్మ. (Ignoring the knowledge of the external— by a process of involution). ఈ తిరోముఖ విధానమువల్ల ఆత్మకారణ శరీరము నభిమానించి ఆనందమును మాత్రము పొందును. ఇది సుషుప్త్యవస్థకు చెందును. ఇందలి పురుషుని ప్రాజ్ఞు డందురు. ప్ర + అజ్ఞః = ప్రాజ్ఞుడు. అనగా ఇంద్రియము లుపసంహృతములైనందున బాహ్యవిషయముల తెలియనివాడని అర్థము. ఇది

ప్రమాతృ దృష్టితో చెప్పబడు భావము. ప్రమాత యన జీవుడే. జీవుడు అవిద్యతోకూడిన వాడైనందున ప్రాజ్ఞుడను పదము అజ్ఞానమున కిన్వయ మగుచున్నది. మరొక భావముకూడా అనువర్తనీయమై యున్నది. ఏమన— "ప్రజ్ఞయేవప్రాజ్ఞః" ప్రజ్ఞయన జ్ఞానము. సర్వప్రజ్ఞా సంపన్నుడగుటచే జ్ఞానస్వరూపుడని ఆత్మభావమునకు అన్వయించవచ్చును. అంటే స్వరూపతః, స్వభావతః సర్వజ్ఞుడైనవాడే అవిద్యావచ్ఛిన్నుడైనందువలన అజ్ఞానివలె ప్రవృత్తి పొందుచున్నాడను తాత్పర్యము లభించుచున్నది.

2. ఆదత్తే ఇతి ఆత్మ : ఆదానమనగా గ్రహించుట. దేనిని గ్రహించుట ? ఏది జాగ్రదవస్థయందు తనకు గలిగిన అనుభవములను వాసనలను గ్రహించి (formation of instincts) ప్రతిష్ఠించుకొని, నిద్రాకాలమునందా వాసన ఉత్తేజితములుకాగా అవి స్వప్నములుగ సంభవ మగును. ఇట్టి స్వప్నముల విషయమున ఒక సూక్ష్మమును మనము గ్రహించ వలసి యున్నది. ఏమన— స్వప్నప్రపంచము కలగనువానికి అంతరమున నున్నదా ? బాహ్యమున నున్నదా ? లేక అంతరముగ నుండియు, బాహ్యము గనే యున్నట్లు స్ఫూర్తినిచ్చుచున్నదా ? యని.

ఈ విషయవివేకము శ్రీదక్షిణామూర్తి స్తోత్రమునందలి ఈక్రింది శ్లోకమున చెప్పబడియున్నది.

శ్లో॥ విశ్వం దర్పణదృశ్యమాన నగరీతుల్యం
నిజాంతర్గతం । పశ్యన్నాత్మనిమాయయా
బహిరివోద్భూతం యథా నిద్రయా
యస్సాక్షాత్కురుతే ప్రబోధసమయే స్వాత్మా

నమేవా ద్వయం । తస్మై శ్రీ గురుమూర్తయే
నమయిదం శ్రీ దక్షిణామూర్తయే ॥

భావము : ఒక బీజమునందు అంకురము. మొక్క, చెట్టు, పత్ర పుష్పములు కారణరూపమున నున్నట్లు ఈ శ్లోకమున జీవేశ్వర జగత్తులను అధ్యారోపత్రయము. సర్వాధిష్ఠానమగు పరమాత్మయందు అంతర్గతములేనని చెప్పబడినది. కనుక జాగ్రదవస్థయందు ఏవీ రూపములతో భాసించినను ఆ నామరూపములకు స్వతంత్రసత్త లేదు. కానీ, మాయాశక్తి ప్రభావము వలన ఆత్మకు బాహ్యాదేశమందున్నట్లు స్ఫురించినను, అవి యన్నియు ఆత్మాంతర్గతములేగాని అన్యములు గావు. కనుక ఏకైక స్వరూపుడు సర్వాత్మ. ఆతనికి అన్యమగునది మరొకటి అసంభావ్యము అనుటయే ఆత్మతత్త్వ వివేకమునకు తాత్పర్యము. దర్పణమందు దృశ్యమానమగు వస్తువుల ఉనికిని దెలుపుటయేగాక మరొక ఉపమానముకూడా చెప్పబడినది. ఏమన —

కల గనువాడు తాను సంచరించుచున్న స్వప్నజగత్తంతయు తనకు బాహ్యమునందున్నట్లే తెలిసికొనుచున్నాడు. ఐనను తాను మెట్టి విహరించు చున్న దేశములు అచటికిపోవ తానెక్కిన విమానములు, అతని మస్తిష్క మగు అద్దమునందే అంతర్గతమై యున్నవిగదా ! ఇప్పు డాతనికి ఏదో శబ్దమువలననో, స్పర్శచేతనో ప్రబోధము కలిగి మెలకువ వచ్చినయెడల మరల తన ఇంద్రియములకు ఇంద్రియార్థములతో సంయోగము కలుగగా ఆతడు మరల జాగ్రత్ప్రపంచమునకు రాగా స్వప్నప్రపంచమునందలి మేడలు మిద్దెలు, రైళ్ళు విమానములు, ఆప్తులు బంధువులు సర్వమూ అదృ

శ్యములై లేనివిగనే తెలియబడినందున అది మిథ్యాప్రపంచ మనుచున్నారు. జాగ్రత్ప్రపంచమున్ను మనకు దృశ్యమానమగుచు, ఉన్నట్టిదియేనను విశ్వాసము కుదిరినను అదియును మిథ్యయని చెప్పుటకే ఈ స్వప్నప్రపంచ దృష్టాంతము చెప్పబడినది.

స్వప్నావస్థయందు ఆత్ముడు సూక్ష్మశరీరాధిష్ఠితు డగును. అది తైజస పదార్థ నిర్మితమై యున్నందున అతడు తైజసు డనబడుచున్నాడు. పదార్థము రాశిరూపమున లేకున్నను లేనిదైన ఘనపదార్థముతో నిర్మితమైన మేడలు మిద్దెలు దృశ్యమానమగును. ఇదియే వివర్తవాదమునకు ప్రాతిపదిక, అనగా లేని ఘనపదార్థము ఉన్నట్లే స్ఫూర్తినిచ్చుట. ఈ విషయమును బోధించుటకే స్వప్నావస్థకు తత్త్వశాస్త్రమున ప్రముఖస్థానముపలభ్యమైనది.

తాత్పర్యము : ఆత్మజ్ఞానము ప్రాప్తించిన పిమ్మట, జాగ్రత్ప్రపంచమున్ను స్వప్నప్రపంచమువలె లేనిదగుట యని నిరూపించుటియే.

3. 'యచ్చాప్తి విషయానిహ' ఇంద్రియార్థముల ననుభవించుచు భౌతికశరీరము నభిమానించుతరి జాగ్రదవస్థయందలి ఆత్ముడు విశ్వు డనబడుచున్నాడు. ఈతడు ఇంద్రియముల ద్వారమున మనస్సుచే ప్రమను పొందును. అనగా విషయజ్ఞానమును పొందుచున్నందువలన ప్రమాతయని వ్యవహరింపబడుచున్నాడు.

అనుస్యూతో భవతి ఇతి ఆత్మ :

స్థూల సూక్ష్మకారణ శరీరములను అనుస్యూతముగ— అనగా, ఒకదాని తరువాత మరొకదానిని అధిష్ఠించి అభిమానించుటచే ఆత్మనికి విశ్వ, తైజస, ప్రాజ్ఞులను పేర్లు ప్రాప్తించినను ఈ మూడవస్థలయందును

సర్వదా అనుస్యూతముగ నుండునది ఆత్మయేనని తెలిసికొనుటయే ఇందలి గ్రాహ్యాంశము. మరియు ఒక అవస్థను పరిగణించునపుడు మిగత రెండవస్థలును మిథ్యగా పరిగణింపవలసివచ్చును. కనుక ఈ మూడవస్థలయందును తన ఉనికిని సుస్పష్టముజేయుచు సాక్షిమాత్రుడుగనుండు నిత్యసత్యపదార్థము ఆత్మయేననుట మరొక ప్రయోజనము. వ్యష్టివిషయమున విశ్వ, తైజస, ప్రాజ్ఞులుగ తెలియబడు ఆత్మ సమష్టియందు విరాట్, హిరణ్యగర్భ, అవ్యాకృతులని వ్యవహరింపబడుచున్నారు. ఈ అవస్థాత్రయమునందలి "నేను" అని చెప్పబడుచున్నవాడే ప్రత్యగాత్మ లేక కూటస్థఆత్ముడు. 'ఆత్మానం విజానీయాత్' అను ఆదేశానుసారము- పరమాత్మయందలి స్వరూపధర్మములను, ఎరుకను (consciousness) సంతరించుకొన యత్నించువానికి ప్రత్యగాత్మ, పరమాత్మ, పరబ్రహ్మ అను స్థితుల అనుభూతి అతిశీఘ్రముగా సిద్ధి ప్రాప్తించునని తాత్పర్యము.

ఈ జగత్తు సృష్టియగుటకు ఒక కారణమునేది ఉండవలెగదా యను భావము ప్రతి సామాన్య మానవునకు కలుగుతునే యుంటుంది. అంటే కార్యరూపమైన జగత్తుకు కారణరూపం మరొకటి ఉండవలె ననుటతో కార్య కారణములు రెంటిని అంగీకరించటమైనది. ఇలా అంగీకరించటంలో కారణమగు ఈశ్వరునకు, కార్యమగు జగత్తు భిన్నము గాదను తాత్పర్యము లభించుచున్నది. ఇదే అద్వైతమునందలి ఒక మూలసూత్రము. దీనినే అనన్యత్వభావ మంటారు. The doctrine of total identity or at one-ment అంటారు. ఈ భావమును విశ్లేషించి విచారించిలే కారణావస్థ సూక్ష్మస్థితి గనుక అవ్యక్తముగ నుంటుంది. కార్యావస్థ స్థూలము గనుక వ్యక్తమై భిన్నరూపములతో సువ్యక్తమగుతుంది. కనుక మార్పునబడేది

స్థూల సూక్ష్మదశలకు సంబంధించినదియేగాని అసలు వస్తుతత్త్వమునందు గాదు. కనుక జగత్తు ఒక కార్యమని గ్రహించినయెడల దాని కారణావస్థ యందు అది జ్ఞానస్వరూపమని బోధపడుతుంది.

ఇక వీటి సత్తను (ఉనికి existence) గురించి విచారించిన ఈకార్య కారణములు రెండును అప్రవిభాజ్యములని చెబుతుంది శాస్త్రము. ఏమంటే కారణమున్న మేరకే కార్యమఁటుంది; మరియు కారణమనేది ఉన్నంతకాలమే కార్యమునకు ఉనికి యుంటుంది. కనుక కార్యముల ఉనికినిబట్టియే దేశ కాలాలు ఏర్పడుతవని మనము గ్రహించవలయును మరియు కారణసత్తయే కార్యసత్తగ భాసమాన మగుననియు తెలియవలయును. కానీ ఒకప్పుడు కార్యరూపము మూర్తిమంతముగ లేనప్పుడుకూడ ఉన్నట్లే గోచరించును. అట్టి దృశ్యమాన వస్తురూపమును ఆభాస యందురు.

"కారణగుణాః కార్య మనుప్రవిశంతి"

కారణమే మరొక రూపంలో భాసించుచుండగా దానినిచూచి అది కార్యమని భావించుచున్నావు.

N. B. :- తాత్త్వికదృష్టితో కారణస్వరూపాన్ని విశ్లేషించి తెలుసుకొని అట్టి కార్యమునందు ఆ కారణమును గుర్తించి తెలుసుకొనుటే ప్రత్యభిజ్ఞ అంటారు.

సాంఖ్యమన జ్ఞానబోధ యనియే పండితులు ప్రవచింతురు. కానీ, జగన్నిర్మాణము 25 తత్త్వములచే జరుగుచున్నదని సాంఖ్యులు వేరే తత్త్వములతో జరుగుచున్నదని శాక్తేయులును తెలుపుచున్నారు. నిర్మాణాత్మక తత్త్వములసంఖ్యను తెలుపుచున్నదిగనుక ఈ శాస్త్రమున్నూ సాంఖ్యమనియే

వ్యవహారమునందున్నది. దీనికి కపిల సాంఖ్యమని ప్రసిద్ధనామము. దీనిని గీతయందు భగవాను డిట్లు నిర్వచించి యున్నాడు.

శ్లో॥ భూమి రాపోఽనలో వాయుః ఖం మనోబుద్ధి రేవచ
అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా. (7-4)

అని పృథివ్యాది పంచభూత తన్మాత్రలు మనస్సు, దానికి కారణమగు అహంకారము, అహంకారమునకు కారణమగు మహత్తును కలిపి ఇవి ఎనిమిది విధములగు నా ప్రకృతులని ఏడవ అధ్యాయమున భగవానుడే చెప్పియున్నందున వీని విచారణ ఆవశ్యకమని ఇది తెలియనివారికి నిత్యానిత్యవస్తువివేకము ప్రాప్తించదనియు గ్రహింపవలసి యున్నది.

ఇది తెలిసిన పిమ్మటనే—

శ్లో॥ జ్ఞానం తేఽహం స విజ్ఞానమిదం వక్ష్యామ్యశేషతః ।
యత్ జ్ఞాత్వానేహ భూయోఽన్యత్ జ్ఞాతవ్య మవ శిష్యతే ॥ (7-2)

భావము : ఏ జ్ఞానము తెలిసికొనిన పిదప ఈ లోకమునందు తెలియదగిన ఇంకొక విషయముండదో అట్టి స్వానుభవముతో గూడిన విజ్ఞానమును నీ కొరకు చెప్పుచున్నాను. అని భగవానుడు చెప్పెను.

This is why I, for my self, am both a materialist gnd a spiritualist as well, in the integral sense.

2. ప్రత్యభిజ్ఞా సిద్ధాంతము : పరిచయము

"ప్రతి అభిముఖ్యేన జ్ఞానం" అని ప్రత్యభిజ్ఞయే శబ్దార్థము మన ముందు ఉన్న వస్తువును చూచి ఓహో! అప్పుడు చూచిన ఆ వస్తువే మనకు

యిప్పుడు తెలియబడుచున్న ఈవస్తువు అను ప్రతిసంధానరూపమగు జ్ఞానమే ప్రత్యభిజ్ఞ. కారణరూపమును కార్యమునందు దర్శించుటే ప్రత్యభిజ్ఞ. అనగా అధిష్ఠాన పదార్థమును అన్యములందు గుర్తించుటయే.

తెలిసికొనుటయన— చూడబడుచున్న వస్తువుతో చూచే దృక్శక్తి తాదాత్మ్యము పొందుట. దీనిని ఆంగ్లమున రికాగ్నిషన్ (recognition) అందురు. చూడబడిన పదార్థము చూచినవాని స్మృతిపథమునుండి మరుగై పోగా. దానినే మరొకదేశమున మరొకకాలమున చూచుట సంభవించితే, ఓహో! ఇదే అప్పుడు అక్కడ చూడబడిన పదార్థము అని గుర్తుజేసికొని, మరల ఎరుకపొందుట మరల ఆ అనుభూతిని పొందుటయే ప్రత్యభిజ్ఞ. "ఇది-అదే" అను అనుభూతి పొందుటయే ప్రత్యభిజ్ఞ. ఆంగ్లమున re-cognition అంటే మరల అనుభూతి పొందుట అని భావము.

ఇంతవరకును ఆ పదభావమును స్థూలముగ గ్రహించితిమి. ఇక ఈ దర్శనశాస్త్రమునకు మూలమును తెలిసికొందము.

కాశ్మీరుదేశమున వసుగుప్తుడను పండితునిచే ప్రత్యభిజ్ఞ ఒక దర్శనముగ రూపొంది ప్రసక్తమయ్యెను. అది A.D. 8వ శతాబ్దము. ఆతడు దీనిని కల్లటునకు బోధించెను. వీరు శివసూత్రములను, స్పందసూత్రములను కూడ రచించి యుండిరి. అందుచే ఈ సిద్ధాంతమున ద్వైవిధ్యము ప్రాప్తించెను. సోమానందుడు ఆతని శిష్యుడగు ఉత్పలుడును ప్రత్యభిజ్ఞాసూత్రముల వ్రాసియుండ— వసుగుప్తుడను మరొక శిష్యుడు స్పందసూత్రముల వ్రాసి ప్రచారము జేసిరి. ప్రత్యభిజ్ఞయందు దృశ్యమును శివుడుగనే గుర్తించి, ఆ గుర్తింపును అలానే అనుస్యూతముగ అనుభూతి పొందుటయే ఇందలి

ప్రక్రియ. మన నిత్యజీవితము నందిది యొక సాధన గావలయును. ఇందు వల్ల శివుడు కానివగునవొకటియుంటే— దానిని మిథ్యగనే పరిగణించుటయే ప్రధాన విషయము.

ప్రత్యభిజ్ఞాప్రవాచకులు విశ్వమును విశ్లేషించి 36 తత్త్వములతో కూడియున్నదని అంగీకరించిరి. దీనికి దృక్శక్తితోగల తాదాత్మ్యభావమే ప్రత్యభిజ్ఞకు ఫలమని అందురు. The fusion of the subject (Druk) and the odject (Drusyam) produces recognition or Pratyabhigna. ఈ దర్శనము శాక్త శైవ ఆగమములనుండి రూపొందింపబడినట్లు తెలియుచున్నది. శక్తికి ప్రాధాన్యము కల్పించి శ్రీ శంకరులు సౌందర్యలహరిని రచింప ఆయన గురువగు గౌడపాదులు 'సుభగోదయము'ను రచించియుండిరి. జ్ఞానవైరాగ్యములను దివ్యగుణముల ప్రసాదించునది గనుక ఈ శక్తిరూపిణిని "సుభగ"యని పరిభాషించుచున్నారు. ఈమె జగదుత్పాదనకు కారణమగు బ్రహ్మశక్తియే; బ్రహ్మచైతన్యమునకు సహజ స్వభావ ధర్మమైన దీశక్తియే. త్రిపురసుందరికి అధిష్ఠాన మీ సుభగసుందరియే.

ఇపుడు మనకు స్ఫురించున దేమి? గురుశిష్యులగు గౌడపాదులు శంకరుడును శ్రీవిద్యోపాసకులనియేగదా! ఐనను వీరిని శాక్తేయులుగ పరిగణించరాదు. ఏమన—

శివుని పరమలక్ష్యముగ నిర్ణయించుకొని శక్తి ఉపాసనను తమ లక్ష్య సిద్ధికి సాధనముగ సంభావించుకొని చేయబడుచున్నదని చెప్పుటచేతనే. శాక్తేయమును రెండవస్థాయికి దించుటయే. అద్వైతులకు ఇది విశేషముగ నుపకరించును. తమ లక్ష్యసిద్ధికి సాధనమగు ఇట్టి మహత్తర పరమేశ్వరీ శక్తిని జడమనుట విచారించదగిన మరొక విశేషము.

త్రియంబక శైవులు (కాశ్మీరశైవులలో ప్రత్యభిజ్ఞాసిద్ధాంతానుయాయులు) మొదటితత్త్వము పరతత్త్వశివుడేగానీ, అద్వైతుల పరబ్రహ్మము కాదందురు.

వేదాంతులు (అద్వైత సిద్ధాంతానుయాయులు) పరబ్రహ్మ. శివుడుగాడు, విష్ణువుగాడు, అది ఒక నిరుపాధిక ఆకాశతుల్య సమగ్ర ప్రజ్ఞానము మాత్రమే నందురు. A disembodied either like unity consciousness కనుక అద్వైతమునకు శాక్తేయమునకును లక్ష్యమందు మాత్రమే భావభేదముగాని సాధనయందుమాత్రము గాదు.

శక్తి శివుని ఆశ్రయించి యున్నందున పరమస్థాయిదగు పరమార్థ తత్త్వము శివుడే నందురుగాని శివశక్తులకుగల అవినాభావ సహజసంబంధమును గుర్తించి మన్నించకుండుటయే ఇందుకు కారణము. కేవల పరబ్రహ్మ తత్త్వమునందైనను ఆతనిదగు ఆ సహజశక్తి పరివ్యాప్తమైయుండునుగాని నశించదుగదా! కనుక ఈ శైవశాక్తేయులకు భేదభావమును నేను గుర్తింప నేరకున్నాను. Siva is the Principle of being and Sakti is the principle of becoming in the Saguna state అని గ్రహించినవారికి మాత్రము అద్వైతము సిద్ధించగలదు.

ముందటి అధ్యాయములో అవస్థాత్రయ విజ్ఞానమును పొందితిమి. దీనికి తురీయమను మరొక ఉత్కృష్టావస్థనుకూడ కలుపుకున్నయెడల అవస్థలు నాలుగగును. ఇది నిర్వికల్పసమాధిస్థితి యందనుభూతియగు అవస్థ. ఈ నాలుగవస్థలయందును అనుస్యూతముగ నుండువాడు దేహియే యని గ్రహించితిమి. ఈ దేహికి "నేను" అను అనుభూతి ప్రత్యభిజ్ఞవలననే కలుగుచున్నది. ఈ అనుభూతి ఆత్మతత్త్వమును నిరూపించును.

దేహికి బాల్యము, యౌవనము, కౌమారము, వార్ధక్యము అను నాలుగు అవస్థలు ఆరోపింపబడుచున్నవి. సూక్ష్మముగ విచారించినయెడల ఇవి దేహమునకేగాని దేహికి సంభవింపవు. ఎట్లన— దేహమునందలి కోట్లాదిగయున్న జీవకణములలో ప్రతిక్షణమును, లక్షల సంఖ్యలో చచ్చి విసర్జింపబడుట అట్లే లక్షల సంఖ్యలో క్రొత్త జీవకణములు పుట్టి వాటి స్థానమునందుండి దేహమును ధరించియుండుట జరుగుచున్నది. ఈ విధానముతో బాలుడు యవ్వనుడగుట మరల నిట్టి మార్పులవలననే కౌమారము నుండి యవ్వనస్థితిని అటుపిమ్మట వార్ధక్యస్థితిని పొందుట మన అనుభవము నందలి విషయము. ఈ దశలయందు క్రమశః నిర్మాణశక్తి క్షీణించుటవల్ల అశక్తత ప్రబలి ఈ అవస్థలను స్ఫూతముగ సంభవించును.

ఈ దశలన్నియు స్థూలశరీరమునకేగాని దేహియగు ఆత్మకు ప్రాప్తించవు. అస్తి, జాయతే, వర్ధతే, పరిణమతే, అపక్షీయతే నశ్యతి యను షడ్భావవికారములు ఆత్మస్వరూపమునందు లేకున్నను ఆరోపితములైనందున వీనిని తటస్థలక్షణము లందురు. ఈ అవస్థల పరిశీలించుటకు— వృద్ధాప్యము వచ్చినవ్యక్తి పలుకులు వినిన— "నా బాల్యములో ఆటలయందు మేటిని, పాటలలో ప్రతిభావంతుడను, యవ్వనదశలో వ్యవహారములయందు సుప్రసిద్ధుడను, గౌరవమర్యాదలు పొందియున్నాను. కౌమారదశలో విజ్ఞాన వికాసముతో ఇతరులకు మార్గదర్శకుడనై దక్షత ప్రదర్శించితిని. అట్టి నేను ఈనాడు కదల మెదలలేక ఒకచోట కూర్చొనియున్నాను అని దక్షుడనుస్థితిని అశక్తుడైనస్థితిని తెలుసుకున్నందున ఆనాటి దక్షుడగు ఆ నేనే ఈనాటి ఈ నేను అనుభవము అజ్ఞులకు స్థూలశరీర సంబంధిగ తోచినను విజ్ఞులకు గురు వేదాన్తవాక్యశ్రవణ మననములచే ప్రత్యభిజ్ఞ గలిగి దేహియే అప్పటి

నేను, ఆ దేహియే ఇప్పటి నేను అను జ్ఞానము ప్రాప్తించుటచే తాను అనిత్య సత్య పదార్థము నేనను అనుభూతి పొందును. ఇది పారమార్థకదృష్టికి జీవాత్మయే పరమాత్మయని ప్రత్యభిజ్ఞచే గ్రహించును.

ప్రత్యభిజ్ఞాదర్శనము అవైదికముగ పరిగణింపబడుచున్నది. "శివాద్వైతము" అను పేర ఇది కాశ్మీరమునందు సుప్రతిష్ఠితమై యున్నది ఆగమములను సంస్కరించి ఉపనిషత్సిద్ధాంతముల కనుగుణ్యముగ ఈ దర్శనము రూపొందింపబడినది. సోమానందనాధుని "శివదృష్టి" ఈ దర్శనమునకు మూలగ్రంథము ఆతని శిష్యుడగు అభినవగుప్తుడు ఈశ్వర ప్రత్యభిజ్ఞా సూత్రములపై "విమర్శన" అను వ్యాఖ్యానము వ్రాసెను. 'ఈశ్వరోఽహం' (ఈశ్వరుడను నేనే) అను అభిజ్ఞయే దీనికి పరమార్థఫలము.

సారతత్త్వము : ఆ నేను - ఈ నేను ఇరువురు అనన్య ఏకైక తత్త్వమునకు చెందినవారనియు ఆ తత్త్వము ప్రత్యగాత్మయనియు అవిద్య తొలగినంతనే ఇది పరమాత్మయేనను నిశ్చితాభిప్రాయము అనుభూతి లభించుననియు ఆరూఢము జేసికొని— ఆత్మతత్త్వమును ప్రత్యభిజ్ఞా ప్రక్రియచే అనుమేయము ననుభూతికి దెచ్చుకొనగలము. పరిపూర్ణదివ్యతత్త్వము మన ఆత్మయందభిముఖుడై స్ఫురింపగా కలుగు ప్రతీతియే ప్రత్యభిజ్ఞ. ఇదియే కాశ్మీరమందు శివాద్వైత మనబడుచున్నది. శంకరుడుజెప్పిన పరబ్రహ్మతత్త్వమునుగూడ శివుడనియే వీరు ప్రవచింతురు. నేనే ఈశ్వరుడను అను సాక్షాత్కారమే ప్రత్యభిజ్ఞ. ఇందుకు జ్ఞప్తియందుంచుకొనవలసిన సూత్రములు :

1. కార్యకారణాలు రెంటిలో కారణానికి భిన్నంగా దాని కార్యముండబోదని అద్వైత సిద్ధాంతము.

2. కారణసత్తా ఏదో దాని కార్యానికికూడా సత్తా అదియే.

మాయావాద వైభవము

ఇది విభవ. పై శీర్షిక నా మస్తిష్కమున మెరసిన దీ విభవనామ సంవత్సరమునందే. నా జన్మసంవత్సరమగు శోభకృతు సార్థకమై శోభిల్ల నా పుట్టిన తిథి పూర్ణిమ కౌముదీకాంతిన నీ మాయావాదము మాన్యముగ స్ఫురించినది. అద్వైత సిద్ధాంతము నవగాహన జేసికొన నిదియొక వెలుగు బాటయైనది.

ఆత్మతత్త్వ పరిశీలనకుగాను మనము మూడు అంశములను ప్రాతి పదికలుగ నెన్నుకొంటిమి. అందు అవస్థాత్రయమును, ప్రత్యభిజ్ఞా సిద్ధాంతమును పరిశీలించి ప్రత్యగాత్మ స్వరూపవిషయమును కొంతమేరకు సముపార్జించితిమి. పరిశీలనకు ఇక మూడవఅంశము 'మాయ'. ఇది నా రభిమాన పాత్రమగు పదము. ఏమందురా ? "మాయాంతు ప్రకృతిం విద్ధి - మాయినంతు మహేశ్వరం" అనిగదా సూక్తి! మాయను జయించి మహేశ్వరుడను గావలెననిగదా నా ఆకాంక్ష !! మరియు ఇదియొక పదముమాత్రమేగాదు— ఒక తత్త్వమే యని ప్రస్ఫుటించుటకు ఆధారములును స్ఫురించుచున్నవి.

మాయ నొక తత్త్వముగ వేదాన్తు లంగీకరింపరు. ఏమందురా ? వేదాన్తులకు లక్ష్యమగు పరబ్రహ్మతత్త్వమునందు ఆ మాయయు లేదు, మాయాశబలితుడగు దేవుడూలేడు. అంటే మాయలేనిచోట దేవుడూ యుండడని భావము. ఈ రెంటికినీ అన్యోన్యాశ్రభావ సంబంధ మున్నదన్నమాట. మరి దేవుడిని ఒక తత్త్వముగ మన్నించునంతమేరకు మాయను ఒక తత్త్వముగ మన్నింప నుపపత్తి లభించుచున్నదిగాదా ! అస్తు !!

ఈ మాయ, శాస్త్రములయందొకప్పుడు హేయముగ చిత్రింపబడు చున్నది, మరొకప్పుడు ఉపాదేయముగను బోధింపబడుచున్నది. ఎట్లన—

"శివశ్శక్త్యాయుక్తోయది భవతి ప్రభవితుం" అను శ్లోకభావమునుబట్టి ఇది శక్తిరూపమగు తత్త్వమనియు, క్రియాశీలియు, నని తెలియవచ్చుచున్నది. ఇది శుద్ధసత్త్వప్రధానమగు అంశ. ఇది మాయయొక్క దివ్యాంశయనియు జ్ఞానపూర్వకమనియు కనుక ఉపాదేయమనియు గ్రహింపనగును. ఇది శుద్ధమాయ.

మాయకు మరొక అంశ త్రిగుణాత్మికయగు మలినమాయ. ఇది ఆవరణ విక్షేపశక్తుల కాధారమగు రజస్తమస్సులను పదార్థముల నాశ్రయించి యుండును.

ఒక సూక్ష్మ వివరణ : ఏ గుణమునకైననూ ఏ శక్తికైనను పదార్థము ఆశ్రయమై యుండవలెను ఇది వైశేషిక దర్శన సిద్ధాంతము. అట్లే ఆవరణ విక్షేపాదిశక్తులకుగాని రాగద్వేషాది వికార ధర్మములకు (లక్షణములు) గాని సత్త్వరజస్తమస్సులే ఆధారము. కనుక నీ సత్త్వరజస్తమస్సు లనబడునవి పదార్థ చరమరూప లేశములే. విజ్ఞులు వివేచింతురుగాక! వీటి సామ్యావస్థయే అవ్యక్తస్థితియు వైషమ్యమే వ్యక్తరూప భౌతిక సృష్టియు అగుచున్నది.

కనుకనే దేహాత్మ భావకారకము, జీవధర్మజనకమునై యున్నది. పుణ్యపాపకార్యాచరణల జేయించి పుట్టుట చచ్చుట అనగా జీవుడు వచ్చుట పోవుట, పూర్వకమగు సంసారమునకు కారణమగుచున్నది. అందుచే ఇది మాయయొక్క హేయాంశ. దీనిని తొలగించుటకు చేయవలసిన సాధనయే భగవద్గీతయందలి మౌలికమగు బోధ.

ఈబోధ ప్రక్క మూడు శ్లోకములయందిమిడి యున్నది.

1. "త్రైగుణ్య విషయావేదానిస్త్రైగుణ్యోభవార్జునా (గీ. 2-45)

వేదములు (బ్రాహ్మణ భాగములు) సంసార హేతువులగు కర్మలను బోధించునవి గనుక నీవు నిస్త్రైగుణ్యుడవు గమ్ము అను విధివాక్యముచే ఆదేశపూర్వక మగుచున్నది. ఈ ఆదేశముతో గీత నిష్కామబోధతో ఉపక్రమింపబడినది.

2. "గుణానేతానతీత్య త్రీన్ దేహీదేహ సముద్భవాన్" (గీ. 14-20)

దేహోత్పత్తికి కారణభూతములగు సత్త్వరజస్తమస్సుల పూర్వకమగు గుణత్రయమును యీ జీవితమునందే అతిక్రమించవలెనను బోధతో విస్తరింపబడినది.

3. "సర్వ (జీవ) ధర్మాన్ పరిత్యజ" (గీ. 18-66)

అను ఆదేశముతో ఉపసంహరింపబడినది. జీవధర్మములన, దేహాత్మభావము కర్తృత్వ భోక్తృత్వ అహంకార మమకారాదులు.

నా దృష్టిలో- ఇదియే గీతయందలి తత్త్వసారము. మరియు ఈ సృష్టికి మూలపదార్థములుగ

శ్లో॥ భూమిరాపోఽనిలోవాయుః ఖం మనోబుద్ధి రేవచ ।
అహంకార ఇతియం మే భిన్నా ప్రకృతి రష్టధా ॥ (గీ. 7-4)

మరియు —

శ్లో॥ అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధిమే పరామ్
జీవభూతాం మహాబాహో ! య యేదంధార్యతే జగత్ ॥ (గీ. 7-5)

అని మాయాశక్తికి ఎనిమిది ప్రకృతులను అంగములుగ గీత బోధించినది. దీనినే జడమనియు అపరాప్రకృతి యనియు అందురు. ఇదిగాక

జీవభూతమైన మరొక శ్రేష్టమగునది పరాప్రకృతి యనియు చెప్పబడెను. ఇట్లు పరాఽపర, జీవజడపూర్వకమై, స్థూల సూక్ష్మ పదార్థరూపముల తెలియబడునది ఒక తత్త్వముగాక మరేమనదగును ?

ఇతర దర్శనములకూడ నవలోకించి పరిశీలింతము :—

i. కపిలసాంఖ్యము : ఇందు ఇరువదినాల్గు తత్త్వముల విశ్లేషించి తెలిపి, పురుషతత్త్వమనుదానినికూడచేర్చి, సేశ్వరసాంఖ్యమని మాయాతత్త్వ స్వరూపమును స్పష్టీకరించి బోధించిరి. ఇందు ముందు తన్మాత్రలగువాటితో భూతసృష్టియు, ఈ తన్మాత్రలను పంచీకరించి మరల వీటి భిన్నఅంశల సంకలనముతో భౌతికసృష్టియు విశదీకరించి పేర్కొనబడినవి. ఈ భూత భౌతికసృష్టి కంతటికిని "ప్రధానము" అను పేరుతో చెప్పబడునది మాయయే.

ii. శక్తినే ప్రధానముగ పరిగణించు శాక్తేయులు సాంఖ్యులు చెప్పిన ఇరువది అయిదు తత్త్వములకు మరికొన్నిటిని కలిపి ముప్పది ఆరు (36) తత్త్వములతో ఈ జగత్తు రూపొందినదని జగత్తుకు మూలమగు పదార్థములను పేర్కొనిరి. పరమార్థదృష్టికి శక్తియే ప్రజ్ఞకుగాని ప్రవృత్తికి గాని మూలకారణ మనిరి.

పై జూపిన ప్రధానదర్శన బోధల పరిశీలింప నా అల్పవిజ్ఞానము వికసించి— మాయ యొక సాపేక్షికతత్త్వముగనే భాసించుచున్నది. (A relative principle) అస్తు !

"మాయ" యను నీ పదముయొక్క ప్రయోగమును ప్రయోజన మును అవగాహనతో గ్రహించుటకు రెండు భావములను జ్ఞప్తియందుంచు కొనుటావశ్యకము. ఏమన—

1. The Principle of being (the thing n itself) ఇది సర్వమున కును కారణతత్త్వము, కనుక అధిష్ఠానము లేక ఆధారము

2. The Principle of becoming పరిణమించి ఆవిష్కరణపొందు పదార్థము(మలినమాయ): సత్త్వరజస్తమస్సుల పూర్వకమైనది. This principle is Maya in respect of its producing multiple appearances of one and rhe same object. It is called Avidya in respect of its obscuration of the knowledge of the Real I believe that the two are dlfferent when the sense is considered, but these are generally used the one for the other without difference or distinction even by some Pundits. Maya in its real sense is Sakti or power of Iswara inhering in him; where as Avidya or Agnanam inheres in Jeeva and veils him only to dim both his divine spark and the intellectual faculties. This being the main point of difference Maya and Avidya should be used appropriately.

బ్రహ్మయే పరిచ్ఛేదమునుపొంది (individuation) నానాత్వముతో ప్రకాశించుట వ్యక్తిగతముగ వ్యవహరింపబడుటయు ఈ మాయాప్రభావము వల్లనే. తమస్సు రజస్సులు రెండును, నీ సహజ ఆలోచనాసరళి కడ్డుతగిలి, చైతన్యస్వరూపమును మరుగుపరచి అన్యవస్తురూపమున గోచరింపజేయుటచే (distortion) అవిద్యాకారకము లగుచున్నవి. కనుక అవిద్యయే అజ్ఞాన కారకము.

అవిద్యకు లక్షణమే అధ్యాస. "స్మృతిరూపః పరత్ర పూర్వదృష్టావభాసః అవిద్య" అని నిర్వచనము. ఇదివరకు చూడబడినది ఇపుడు చూడ

బడుచున్న వేరొకదానియందు స్మృతిపూర్వకముగ భాసించుటయే అధ్యాస. దీనియందు భౌతికమగు రాశి (the physical mass) యుండదు. "స్మృతి జ్ఞానమే" ప్రాతిభాసిక పదార్థమునందలి రాశిగ ప్రవృత్తి పొందును. శాంకరాద్వైత సిద్ధాంతమున నీ అధ్యాసకు ప్రముఖస్థానము గలదు. ఏమన- అధ్యాస కలుగనిదే అధ్యారోపమున కనుపగు భావరూపముల స్ఫూర్తి ప్రాప్తించదు. అధ్యారోపమన— ఒక వస్తువుయొక్క సహజ స్వరూపమును చూచుచునే, దానిని మరొక వస్తువుగ భ్రాంతివలన భావించుట. ఉదా॥ ఒక తాడును తన రెండు కళ్ళతో చూచుచునే తాడని అనుకొనక, దాని యందే పామునుగాదు, పాము ఆకారమును దర్శించి, ఆ కన్పించు ఆకారము పామేనని విశ్వసించుట. అధిష్ఠానమగు ఆత్మయందును ఇట్టి బూటకపు స్మృతి జ్ఞానరూపముల సంభావించి విశ్వసించుటయే అధ్యారోపము. అంతియు గాని ఒక తాడుపైన ఒక నిజమగు పామును పరుండబెట్టుట గాదు అధ్యారోపమునకు పదార్థము (mass) స్మృతిజ్ఞానమే. స్వప్నావస్థ యందును ఇదియే ప్రధానము.

మాయాస్వరూప జ్ఞానప్రాప్తికి ప్రయోజనములు

1. జీవేశ్వర జగత్తులను ప్రధాన తత్త్వములు మూటియందున సత్యవస్తువేది, మిథ్యారూపము లెవ్వి యని నిర్ధారించుట కుపకరించు ఒరిపిడి రాయి యీ మాయ.

2. విపర్తదృష్టి యన నెట్టిదో అందలి ప్రక్రియ ఎట్టిదో వివరింప నుపకరించు తత్త్వమీ మాయ. ఇది రెండు అంశలతో తెలియబడుచున్నది. (i) శుద్ధసత్త్వగుణ ప్రకాశకమగు అంశ. ఇది ప్రకృతి సంబంధియే అగుట

వలన కారణోపాధిగ నుపకరించు అంశ. ఇది లేనియెడల ఈశానుడగు మన దేవునకు (our extra cosmic personal God) ఉనికి ప్రాప్తించి యుండెడిదే గాదు; సృష్టియు జరిగియుండెడిదే గాదు. (ii) రెండవ అంశ అవిద్య. సత్యవస్తు స్వరూపజ్ఞానము లేకుండుచే అవిద్య. ఇది రజస్తమ స్సుల కలయికచే మలినమైన ప్రకృతియే. ఇది మలినమాయ యని వ్యవహ రింపబడు తత్త్వము. దీనినే అజ్ఞానమనియు వ్యవహరింతురు. కనుక నిది సత్యవస్తు జ్ఞానపు అభావమే అజ్ఞానమని సూచించుచున్నది. కాని, నాకు స్ఫురించిన నిర్వచనమును దయతో పరిశీలించండి స్థూలముగ జెప్పు చున్నాను. రజస్తమస్సు లనబడు పదార్థముల నాశ్రయించి ఆధారము పొందియుండు అవరణ విక్షేపములను శక్తుల ప్రభావము, మానవుని అంతఃకరణమున ప్రసరించి దానిపై ప్రగాఢమగు ఒత్తిడి కలిగింప (Impact) దానివలన ప్రాప్తించు ప్రజ్ఞానాశము, భ్రాంతిజ్ఞానముల సమి ష్టియే "అజ్ఞానము" అని నా నిర్వచనము.

శుద్ధసత్త్వప్రధానమగు మాయయందు ప్రతిబింబించిన చైతన్యమే ఈశానుడు లేక ఈశ్వరుడు. అంటే సర్వభూత నియామకుడును పాలకు డును అగు తత్త్వము లేక దేవుడు. మలినమాయయందు ప్రతిఫలించిన (అవిద్యావచ్ఛిన్నులగు) కూటస్థ చైతన్యపు బింబములే జీవులుగ సృష్టికి పునాదు లగుచున్నారు.

"మాయ" అనునది క్రియాశీలియగు నొక తత్త్వమె— కానియెడల అనగా దానికి ఎవ్విధమగు ఉనికియు లేనియెడల :

1. చైతన్యతత్త్వమునందు స్థాయీభేదములగు పరబ్రహ్మ పరమేశ్వర ఈశ్వర జీవస్థాయిలుగాని వివర్తప్రక్రియలుగాని పరిగణనకు వచ్చియుండె డివి గావు

2. జీవేశ్వరజగత్తులని చెప్పబడు మూలతత్త్వములు సత్యములా మిథ్యామాత్రములా యను విచారణకు అవకాశముండేది గాదు.

3. బ్రహ్మతత్త్వము సగుణమా నిర్గుణమా? ఏకైకతత్త్వమా — జీవజగద్విశిష్టమా? జీవేశ్వర జగత్తులకు స్వతంత్ర ప్రతిపత్తి గలదా? యను చర్చలకు ఆత్మతత్త్వపు కైవల్యస్థాయి నిర్ధారణకును అవకాశ ముండెడిది గాదు.

ఆఖరుమాట : ప్రతిభాస యనగా— వ్యావహారికమున సత్యమగు ఉనికిగల వస్తువొకటి లేకున్నను— సంభావింపబడినట్టి వస్తువొకటి స్ఫూర్తి వలన దృగ్గోచరమగుట. దానినిచూచి ఆ వస్తువుయొక్క నిజరూపము అదియేనను విశ్వాసము పొందుటయు. ఇట్టి వస్తువుకున్న ఉనికిని "ప్రాతిభాసిక సత్యము" అని వ్యవహరింతుము. ఇదియే అధ్యాసకు పునాది. ఈ పునాదిపైననే శంకరాద్వైతమను పదము ప్రభవించినది. భవన నిర్మాణమున్ను వెలుగు చూచినది.

మాయ యను తత్త్వమే లేనియెడల అధ్యాస, ప్రతిభాస యను పదములకుగాని మాయావాద ప్రతిపాదనకుగాని అద్వైతసిద్ధాంత సంసిద్ధికిగాని అవకాశ ముండెడిది గాదేమో! గ్రంథావలోకనము జేయ మాయ క్రియాశీలి యనియే తెలియుచున్నది. అదియొక తత్త్వము గానియెడల క్రియాశీలి గాజాలదుగదా! ఆ ఘటనాఘటన పటీయసియగు పరమేశ్వర శక్తియే మాయ యన నవకాశ ముండెడిదిగాదుగదా! కనుక దాని నొక భావపదార్థముగ పరిగణించుటే ప్రయోజనకరము.

తరువాత తార్కిక ప్రజ్ఞవల్లనో, వ్యాకరణ ప్రతిభవల్లనో, సంభాషణా చాతుర్యము వలననో, కల్పనాకౌశలము వలననో అట్టి తత్త్వము ఉన్నట్టి

దనియో లేనట్టిదనియో. అనిర్వచనీయమనియో రూపొందింప నవకాశము లున్నను మాయ నొక వ్యావహారిక సత్యముగ నంగీకరించనియెడల ఈ విశ్వమునందలి ప్రవృత్తి కొక ప్రాతిపదికయే లభింపదని సంభావింతును. ఈ సందర్భమున అజ్ఞుడనగు నా వివరణ నట్లుంచి, విజ్ఞులగువారి ప్రవచనములకూడ మననముతో గ్రహించి మన్నించవలసియున్నది.

"If according to Sankara, Iswara is but Bramhan invested with Maya and Maya as the matrix of names and forms is to be construed in an ultimate reference, as the Sakti or power of Iswara, the determination of Locus or Modus existendi of Maya becomes a question of first rate philosophical importance." (Study of Vedanta)

Says SAROJKUMAR DAS, *M. A.*, (*cal*) *Ph. D.* (*Lond*).,
Prof. in Philosphy, Calcutta University,

For myself, I am lead to believe that Maya is essentially a form of energy credited with the dual function of Projecting the world appearance and of veiling the nature of the reality. ఇదీ, మాయ యను పదముపట్ల ఆసక్తియు, జిజ్ఞాసయు నాయందు రేకెత్తుటకు కారణము. శుద్ధమాయ కారణోపాధిగను, మలినమాయ కార్యోపాధిగను వివేచింప విషయము లగుచున్నవి. మాయయొక్క యీ రెండు రూపముల పరిజ్ఞానమును పొందనివారికి సత్యవస్తు సందర్శనము ప్రాప్తింపదు, కైవల్యము సిద్ధించదు. బ్రహ్మమునకు సహజమగు స్వరూపలక్షణములను, ఆయనకు మన మారోపించు తటస్థలక్షణములను అవగాహనకు దెచ్చుకుని, మనన నిధిధ్యాసములతో, అను

భూతికి దెప్పుకొనగలమేమోగాని, మాయయొక్క భావరూపమునైనను అవగాహనకు దెచ్చుకొనుటంత సులభముగాదనియే తెలియుచున్నది.

కనుకనే తత్త్వసాధనయందు జీవేశ్వర జగత్తత్త్వముల విచారణకన్న మాయాతత్త్వ విచారణయే మిన్నయని అనిపించుచున్నది. ఇది నాలుగవ ప్రముఖతత్త్వముగ సంభావించి నిర్ధారించుటయే నాకు లక్ష్యము. జగత్కారణ మగు (that which projects the Jagat) ఈ పరమాత్మశక్తి ఇట్టి దని నిర్ణయింపజాలకనే ఇది అనిర్వచనీయ మన్నారు వేదాన్తులు. ఇది అసంభావ్యమనుచున్నారు అన్యులు. నా దృష్టియందిది యొక భావపదార్థమే. జడమగు మనస్సున కందదు. అంతర్ముఖమైన మనస్సు నిర్విశేషమై, నిర్బీజ సమాజస్థితి సిద్ధించుకొన్నప్పుడు అది స్వీయశక్తియే యగును. అది ఆత్మకు భిన్నముగాదు. చంద్ర చంద్రికల సంబంధముతో విలసిల్లు అవిభాజ్య మిథున తత్త్వమే (the indivisible spouse) అర్ధనారీశ్వరితత్త్వమే యగును.

తత్త్వసారము : ఇంతవరకు సగుణప్రపంచ దృష్టి. దీని నధిగ మించిన– జీవులూ ఉండరు, జగత్తు లేదు, ఈశానుడగు ఈశ్వరుడు ఉండడు, ఆ మాయయు మాయమే యగును. అది నిర్గుణస్థాయి, కారణస్థాయి, కేవల స్థాయి. ఇదియే ఆత్మతత్త్వము. ఇది ఏకైకము, కేవలము.

ఒక ఉపాధి (శరీరము) యున్నదనుకోండి. దీని నొక కుండతో పోల్చినయడల దీనియందుండెడు చైతన్యమే ప్రత్యగాత్మ. దీనినే ఘటాకాశ ముతో సరిపోల్చి బోధింతురు వేదాన్తులు. అన్ని శరీరములయందలి యుండు చైతన్యమును గమనించిన ఆ సమష్టిని పరమాత్మ యందురు. ఈ స్థాయిని అతిక్రమించిన పర్యవసించునది పరబ్రహ్మయే. అదియే ఆత్మయను పద ముచే సూచింపబడు శుద్ధతత్త్వము, అనగా నిర్గుణతత్త్వము ఆత్మతత్త్వ

మనుభూతికి వచ్చిన— సూచించేవాడుగాని, గ్రహించేవాడుగాని ఉందనే ఉండడు. అదియే సాక్షాత్కారమను పదమునకు భావము లేక సాయుజ్యము. ఇది అద్వైతభావ సాధకులకు మాత్రమే సిద్ధించును. అన్యులకు సాలోక్య, సారూప్య, సామీప్యాది స్థాయిలు మాత్రమే మోక్షసిద్ధిగ సంభావింపబడు చున్నవి.

కాగా, నాదబిందు కళాత్మక మీ జగత్తత్త్వమని సాంఖ్యులు చెప్పిన 24 తత్త్వములకు మరికొన్నిటినిజేర్చి 36 తత్త్వముల సంపుటి యీ మాయా తత్త్వమనిరి శాక్తేయులు. శివునికన్న శక్తియే మిన్నయని ఆ శివశక్తిని మూర్తిమంతముజేసి "మాయాదేవి" యను అభిధేయముతో సభక్తికముగ సంకీర్తించుచున్నారు భక్తులు. ఉపాసించి తరించుచున్నారు పీఠాధిపతులును. కనుక భౌతికముగ 36 తత్త్వములతో పారమార్థికముగ శివశక్తిరూపముతో శోభిల్లుచున్న ఈమాయ ఒక భావపదార్థమేగాని ఊహాగానము గాదని అంగీక రింపవలసి యున్నది.

శాస్త్రదృష్టికి— తమోగుణలక్షణమగు ఆవరణశక్తియు, రజోగుణ లక్షణమగు విక్షేపశక్తులతో గూడినట్టిదే ఈ మలినమాయ. ఆవరణమనగా సహజమగు స్వరూపలక్షణములు పక్కగా మనసున హత్తుకొనకుండ మందగింపజేయుట. విక్షేపమన— మోహమును (భ్రాంతిజ్ఞానమును కలి గించి, ఉన్నవస్తువు ఒకటియైయుండ, అది మరొక రూపమున భాసమాన మగునట్లుజేయుట) కలిగించుట.

N B. :- ఇట్టి భ్రాంతిజ్ఞాన సంజనిత దృశ్యస్ఫూర్తి ఒకప్పుడు ఆత్మాశ్రయముతై ప్రకటింపబడవచ్చును. (Subjective) అనగా సాక్షి

వివర్తముచే ప్రాప్తించవచ్చును. మరొకప్పుడు వస్త్వాశ్రయ పూర్వకముగ (objective) సంభవముగా వచ్చును. దీనిని ప్రమాతృ వివర్త ప్రక్రియ అందురు.

ఈ చర్చకు గ్రాహ్యాంశము : ఆవరణ విక్షేపములు లక్షణము లన బడును; లక్షణములు సర్వదా వస్త్వాశ్రయములైనందున, ఇవి రజస్తమస్సు లను పదార్థముల నాశ్రయించి ఆధారము జేసికొని యుంటవలన— అవి వస్తులక్షణము లనియు (properties of matter) నిర్ధారించవచ్చును. ఈ ప్రాతిపదికతో అజ్ఞానమునకు నేనిచ్చు నిర్వచనమును పరిశీలించండి. "రజస్తమోగుణము లనబడు పదార్థములు తమ గుణప్రభావపు వత్తిడిని (impact) మానవుని బుద్ధితత్త్వముపై ప్రసరించి ప్రభావితముజేయ ఉద్బుద్ధమగు భావరూపములే అజ్ఞానమను తాత్పర్యము గలుగుచున్నది."

మాయ : పరబ్రహ్మ ప్రతిబింబయుక్తమై ప్రపంచముగ ఆవిష్కరణ బొందిన ఒక తత్త్వమే— అనగా నామరూపములకు బీజమునందలి అంకురమువంటి తత్త్వమే !

శ్లో॥ "బీజస్యాంతరివాంకురో జగదిదం ప్రాఙ్నిర్వికల్పం పున
ర్మాయాకల్పిత దేశకాల కలనావైచిత్ర్యచిత్రీకృతం
మాయావీవ విజృంభయత్యపి మహాయోగీ వయః
స్వేచ్ఛయా తస్మైశ్రీ ॥ —(శ్రీ ద. మూర్తి స్తోత్రము)

సాక్షాత్తు భగవత్పాదులగు శంకరుని యీ శ్లోకభావమును మననముతో నవగాహనకు దెచ్చుకొనక— చెట్టుముందా విత్తుముందా ? యను చర్చతో సతమతమగువారికి హృదయగ్రంధి విడిపోదు. చెట్టు, విత్తు రెండును ఒకే

బీజశక్తి యొక్క రూపములేయను సత్యము తెలియబడదు. శక్తి శక్తిమంతు లకు గల అవినాభావసంబంధ మవగాహనకు రాదు. నామరూపములుగ ఆవిష్కరణబొందు తత్త్వము మాయయే. ఈ ఆవిష్కరణకు పూర్వరూప స్థితియందు పరిణామము పొందునదియు మాయయేగాని ఈశ్వరుడుగాదు అని మనకు తెలుప నుపకరించునది ఈ మాయయే. ద్వైత విశిష్టాద్వైతముల యందు పేర్కొనబడలేదీ మాయావాదము. అద్వైత ప్రతిష్ఠాపనకు ఆధా రము ఈ మాయావాదమే.

మాయకు నిర్వచనములు :

తమతమ జీవధర్మముల కనుగుణముగ వివరింపబడిన ఈ క్రింది నిర్వచనముల పరిశీలించి మాయాతత్త్వమును గ్రహింతము.

i. కూటో వంచనో మాయా

ii. యా-మా- సామాయా

iii. ఆవరణ విక్షేపసహిత అనాద్య నిర్వచనీయ భావరూపాజ్ఞానము మాయ.

iv. అఘటనాఘటన పటీయసీ పారమేశ్వరశక్తిరేవ మాయా.

i. కూటమన అసత్యము ఉ॥ కూటసాక్ష్యము. మాయకు మోసము వంచన యనియే సామాన్యముగ జెప్పబడు అర్థము. తత్త్వశాస్త్రమున దీని నన్వయించుటకు అనువగునాయని విచారించవలసి యున్నది. కొందరు తత్త్వబోధకులు మాయను ఐంద్రజాలికుని క్రియాకౌశలముతో బోల్చి మాయయు అట్టిదేనని అనగా మోసముతోగూడినదని అభివర్ణింతురు.

ప్రకృతము ప్రవాచకుడను నేను గనుక నా భావప్రసరణరీతినిగూడ స్పష్టము జేయుట నా విధియైయున్నది.

నిఘంటువునందు ఒకే పదమునకు అర్థములు భిన్నభావములతో దెలుపబడియుండుట మన యనుభవమే. ఉ॥ మాత్ర : i. మందుగోలి ii. పరిమాణము - పెసరబద్దంత - కందిగింజంత అనుట iii, నేత్రశ్రోత్ర జిహ్వాది ఇంద్రియములు, 'మాత్రా స్పర్శాస్తు కౌంతేయ' అను గీతాశ్లోక పాదమునందు మాత్ర ఇంద్రియములకే అన్వయము నిచ్చును. iv. పద చ్ఛేదమునందు ఇది ఒక శబ్దభాగమునకు మాత్రమే అన్వయించును. ఓం = అ-ఉ-మ = ఇవి syllabbs. పై జెప్పిన నిర్వచనములలో సందర్భము ననుసరించియే మాయకు సరియగు అన్వయమునిచ్చు నిర్వచనమునే మనము ఎంచి ఔచిత్యానుసారము సామరస్యముతో సమన్వయము జేసికొనవలయును.

ఇపుడు కూటోపంచనోమాయా అను నిర్వచనమునందు ఐంద్ర జాలకుని మాయాకౌశలమును ఎంచుకొనుటతో సామరస్యము సమకూరదు. ఏమన— ఒక ఉపాదాన పదార్థముండి, దానిని రూపొందించుటకు వలయు నిమిత్తకారణమగు తెలివియుండి జీవుల కర్మఫలానుభవమున కుద్దిష్టమైన కార్యకారణ భావముతో జరుగు సృష్టికార్యమును, వినోదమునకై సంకల్పిం చిన నొక క్రియతో పోల్చిచూపి, కుక్షింభరుడైన గారడివాని మామిడి మొక్క సృష్టి ఉదాహరణతో బోధించుటచేతనే తత్త్వశాస్త్ర మపహాస్యము పాలై హేతువాదభీతులకు ఊతము నిచ్చుచున్నది. ఐనను శ్రోతలు విశ్వ సించుచునే యున్నారుగదా! భక్తకోటియందు బహుసంఖ్యాకులు అంగీక రించుచున్న అసభ్యభావము లింకనూ ఎన్నియో గలవు. మచ్చుకు నీవును

నేను పుట్టియేయుండలేదు అను బోధ యొకటి. ఇదియే అజాతవాద సిద్ధాంత సూక్తి.

మాయకు మోసమను అర్థమును వర్తింపజేసినయెడల వేదాన్తము లౌక శాస్త్రముగ పరిగణించి గురుదేవుల నాశ్రయింప నవసరములేదనియే నా విశ్వాసము. మాయను మాపివేయుటకు భౌతికశాస్త్ర పరిజ్ఞానమే సహకారి కాగలదు. కనుకట్టును విప్పుటకు వేదాంతవిచారణ మెందుకు? ఇట్టి అపార్థములనిచ్చు విమర్శలను, పవిత్రమగు, నిగూఢమగు మాయావాదమునకు సంబంధింపజేయు టొక అపచారమే యగును. కనుక మాయయన మోసమో, వంచనయో, గారడీయో గాదు. అది మోక్షదాయకమగు నొక తత్త్వమే-ముక్తిమార్గమున కొక ద్వారమే. జ్ఞానసిద్ధి గలిగిన మాయ నశించునందురు గాని ఈమాయ కృతయుగమునుంచి ఈనాటివరకును క్రియాశీలిగ ప్రవృత్తి బొందుచునే యున్నది. ముందుతరమువారికినీ అది అంతే. జ్ఞానము సిద్ధించినవానికి మాత్రమే మాయ నశించును. అన్యులకు అనగా పండితులకు శాస్త్రజ్ఞానమువలన నశించునది మాయాస్వరూపముగాదు; మాయయొక్క కార్యమగు అజ్ఞానమని గుర్తించుకొను టవసరము. పై పరిగణింపబడిన మాయ యొక తత్త్వమేనని ఆదిదేవుని సహధర్మచారిణి యని, దేవుడున్నంత వరకు మాయయు యుండుననియే విశ్వసించవలయును.

1. యామా/సామాయా/యా = ఏది, మా = లేదో, సామాయా = అదియే మాయయని భావము. అసలు లేనిదానికీ నిర్వచనమెందుకని శంక. ఇందొక సూక్ష్మమున్నది. అంటే- ఏది వాస్తవమున లేదో అట్టిదాని కొక కాల్పనిక ఉనికి చూపుటయే మాయాకార్యము. జ్ఞానమువలన నీకాల్పనిక ఉనికి నశించుచుండెగాని మాయయను తత్త్వము నశించదు. ఇందుకు అనాది

సిద్ధమైయున్న ఉదాహరణ రజ్జుసర్పమే. ఈ రజ్జువుపై నిజమగు సర్ప జ్ఞానమును గలిగించుటయే అధ్యారోప మనబడు మాయాకార్యము. జ్ఞానముచే ఈ కార్యము నశించి రజ్జుజ్ఞానము కలుగునుగాని కారణమగు మాయ నశించ దని గుర్తుంచుకొనవలసి యున్నది.

'మా' కు మరియొక అర్థము లక్ష్మియని చెప్పుచున్నారు. అంటే ఆత్మతత్త్వమును స్త్రీరూపమున భావించి, ఆదేవి బ్రహ్మతత్త్వమునందు "పరమంబై సుషమానిధానమగు నా బ్రహ్మంబులో బ్రహ్మియై, వరదశ్రీహరి యందు శ్రీ యగుచు సర్వప్రాభవాధారియై" అను పద్యభాగము దెలుపునట్లు- సగుణబ్రహ్మకును ఆయన శక్తి యగు బ్రాహ్మి యనబడు మాయకును అవిభాజ్య దాంపత్యభావము నన్వయించి (అర్థనారీశ్వరభావము) బోధిం చుటయే ఇందలి తాత్పర్యము. అనగా సగుణస్థాయియందు శక్తి శక్తి మంతులకుగల అనన్య అవినాభావ బోధక మీ "లక్ష్మి" (మా) యని తాత్పర్యము.

3. "ఆవరణ విక్షేపసహిత అనాద్య నిర్వచనీయ భావరూపాఽ జ్ఞానము మాయ". ఆవరణ = మూసియుంచుట, కప్పియుంచుట, ప్రజ్ఞా హీనము జేయుట. విక్షేపము = రూపురేఖలను అన్యవిధానములతో భాసింప జేయుట లేదా — అనంత స్వరూపమును పరిచ్ఛిన్నముగ ప్రదర్శించుట Showing the infinite as finite bodies; individuation; Distortion of Surface appearance.

ఆవరణ విక్షేపములు మలినమాయకు లక్షణములు. ఇవి వస్త్వాశ్రయ ములు (objective aspects). ఇవి తమస్సు రజస్సు అను పదార్థముల నాశ్రయముగ జేసికొని యుండుటవల్ల వీటిని వస్తులక్షణములు (properties

of matter) గ సంభావింపవలయును. కనుక రజస్తమోగుణ ప్రభావపు వత్తిడులు (impacts) మానవుని బుద్ధితత్త్వముపై కల్పించు మలిన భావముల ప్రభావమే అజ్ఞానమని- అనిర్వచనీయ మనబడు అజ్ఞానమునకు నా నిర్వచనము. Nescience is the effect of the impact of Rajas and Tamas on the human intellect.

తాత్పర్యమేమన— మాయ తనయందలి సత్త్వగుణ ప్రభావముచే పరబ్రహ్మను ప్రతిబింబించుతుంది. ఈ భావము విషయమున ఒక శంక కలుగుచున్నది. ఏమన— అసలు బింబరూపమేలేని అనంత తత్త్వమునకు ప్రతిబింబ మెట్లుపపన్న మని. అనంతాకాశమునందలి ఘటాకాశముపలె ఆ దేశమునకు ఆ కాలమునకు మాత్రమే పరిమితమైనందున బింబ భావమున కుపపత్తి కలిగినది. ఇది పరిచ్ఛిన్నభావము (individuation) ఇది వ్యావహారికమున బోధనాసౌకర్యమునకు స్వీకరింపజేయనగు వాక్యము మాత్రమే. తాత్త్విక జ్ఞానము పొందినవానికి— కుండలోని ఆకాశము బింబ ప్రాయముగ నున్నను, కుండ అనంతాకాశమునందే అంతర్గతమైయున్నదను ఎరుక గలిగితే ఈ ప్రతిబింబభావము సమర్థింపబడుతుంది. ఇట్టి ప్రతిబింబ యుక్తమై జగద్రూపముగ ఆవిష్కరణబొందిన ఒక తత్త్వమే ఈ మాయ.

ఇందుకు పూర్వరూపమగు పరిణామ ప్రక్రియ మాయకేగాని ఈశ్వరునకు గాదను సత్యమును ఆరూఢముగ దెలుపుచున్నదీ మాయావాదమే. అనగా the ever changing and the never changing principles అగు తత్త్వములను దెలుపు సగుణ స్థాయీకారక తత్త్వమే మాయ. ఇది అనాదికాలమునుండియు తన యునికిని ప్రస్ఫుటించుచు అవిద్యయను మూలాజ్ఞానముతో గూడినట్టిదియు, స్వరూప మిట్టిదని నిర్ణయింప ననవు గానట్టిదియు,

భావరూపమాత్ర మైనట్టి అజ్ఞానమే ఈ మాయ యనియు మూడవ నిర్వచన తాత్పర్యము అందుచే స్థూలముగనైన నిర్వచింప ననువగు నొక తత్త్వమీ మాయ.

"మా" యన నొక కొలతలేక పరిణామమును (unit of measurment) దెలుపు సంకేతము. అనంతమగు బ్రహ్మమునందు పరిచ్ఛిన్న దృక్పథములు, వ్యక్తికి పరిమితములగు భావములును సంభావితము లగుట. కనుక పరిచ్ఛిన్నభావముల నపవదించి అనంత భావసిద్ధిని పొందుటకు ప్రధాన సాధనము మాయను అవగాహనకు దెచ్చుకుని దానినుండి విముక్తి పొందుటయే యని "ఇష్టసిద్ధి" యను గ్రంథమునందలి బోధ. మాయ యన లేనిదని గాదు తాత్పర్యము. సత్పదార్థమునం దసత్పదార్థ భావస్ఫోరక శక్తియే మాయ. జ్ఞానసిద్ధి గలుగువఱకు, జ్ఞానేశ్వర భేదభావము పోవునంత వరకు మాయ నశించదు. జ్ఞానసిద్ధి లభించినవారికి మాత్రమే మాయయు మాయాకార్యములును నశించును. విద్వాంసులకు మాయాకార్యములు అవగాహనకు వచ్చునుగాని, మాయకు లయప్రాప్తి లభించదు.

4. "అఘటనాఘటన పారమేశ్వరశక్తి రేవమాయా" అని అనునది వ్యాసపుత్రుడగు శ్రీ శుకుని నిర్వచనము. తాత్పర్యమేమన— చిత్‌శక్తియై యుండియు జడశక్తిగ ఆవిర్భవింప సమర్థమైన శక్తియే మాయ యని. సాక్షాత్తు పరమేశ్వరశక్తియే గనుక ఆయన కది భిన్నమై యుండజాలదు. ఆయన స్వరూపాంశయే గావలయును. అట్టి దివ్యశక్తి యొక తత్త్వముగాక గారడివాని కనుకట్టు కర్మవంటిదగునా ? విజ్ఞులు వివేచింతురుగాక! పరమంబై సుషమానిధానమగు తత్త్వము బ్రహ్మంబులో బ్రహ్మగాక, ఒక తత్త్వము గాక మరేమగును ? మాయా దేవీ విజయతే తరామ్ !

సృష్టి నిత్యసత్యముగానిదైనను— దృశ్యసత్యముగనైనను నున్నది గదా ! అని విచారించినయడల గీత అ. 4 శ్లో. 6 న లభించు వెలుగున చక్కగా గ్రహింప నవకాశమున్నది, కేవలం అచలమగు తత్త్వమునుండి ఈసృష్టి ఎట్లు సంభవమైనదని ఒక శంకయు కలుగును. అది యెట్లన—

శ్లో॥ అజోఽపిసన్ అవ్యయాత్మా । భూతానామీశ్వరోఽపిసన్ ।

ప్రకృతిస్వామధిష్ఠాయి సంభవామ్యాత్మ మాయయా ॥ (4-6)

భావము : ఓ విజయుడా! నేను అజుడను. అనగా ఎప్పుడో ఒకప్పుడు పుట్టినవాడనుకాను. అవ్యయుడను = నాశము గలవాడనూగాను. సర్వప్రాణులకును నియామకుడను. ఐనను నా స్వరూపమునందొక అంశ యగు మాయాశక్తివలన పాంచభౌతికమగు ఈ సర్వసృష్టిరూపములో ఆవిర్భవించి ఈశ్వరజీవజడములనెడు మూడు తత్త్వముల ఆకారములతో విలసిల్లెదను. కనుక ఈసృష్టి నా మాయావిలాస మనియు, జీవకోటిని నేను మోసముజేయుట గాదనియును తెలియవలెను— "మాయాంతు ప్రకృతిం విద్ధి । మాయినంతు మహేశ్వరం" అను వాక్యార్థమును పరిశీలించి అవ గాహన జేసికొనిన– ఇది నా మాయాశక్తియొక్క పరిణామముచే ఆవిర్భావ మైనట్టి ప్రకృతిగనుక నా స్వరూపమునందు ఎట్టి మార్పును జరుగదను సత్యమును అవగాహన జేసికొనుము. భౌతికశాస్త్రములందును పదార్థము- శక్తి అను రెండు అవస్థలు గలవు. (State of Physical Energy and solid matter) దీనిని గ్రహించినవారికి పారమార్థికశక్తి (Spiritual Energy) పదార్థములుగ నెట్లు పరిణతి పొందునో అవగాహన కాగలదు. కనుకనే వివర్తప్రక్రియకు పూర్వము పరిణామప్రక్రియయు

శాస్త్రసమ్మతముగ బోధింపబడుచున్నది. కనుక మాయ యనునది తన సహజస్థితియందు పరమేశ్వరుని పరాశక్తియనియు అదియే వివర్తమువలన చిచ్ఛక్తి జడశక్తి రూపములుగ పరిణతినొంది సృష్టికార్యమునకు ఉపాదానమగుచున్నదనియు అందుచే అది త్రిగుణ సామ్యావస్థయగు మూలప్రకృతి యనియు ఈ సామ్యావస్థకు భంగము వాటిల్లినయెడల అది సత్త్వరజస్తమో గుణములతో గూడియుండు పదార్థమగుననియు పర్యవసించు చున్నది. ఇట్టి మాయాపరిణామమునకే మిథ్యాపరిణామము, వివర్తపరిణామము విలాస పరిణామ మను పేర్లున్ను ప్రసక్తమగుచున్నవి. ఈ విధముగ అవగాహన పొందినవారికి, ముఖ్యముగ వైజ్ఞానిక చిత్తవృత్తిగలవారికి (To the Scientific minded persons) ఏ కర్తృత్వము అంటగట్ట వనువుగాని ఆదితత్త్వమైన శుద్ధ బుద్ధ ముక్త చైతన్యమునుండి కార్యము ప్రభవించుటకు పలయు శక్తి, ఆశక్తినుండి పదార్థ ముద్బుద్ధమగు విధానము, దానిని పరిణమింపజేయు నిమిత్తకారణమగు తెలివి, ఈ ప్రక్రియలతో సంభవమగు సృష్టి అనగా నిమిత్తోపాదానకారణముల స్వరూప స్వభావములు బోధపడి ఆ రెండును బ్రహ్మయేనను జ్ఞానపరాకాష్ఠపూర్వక అనుభూతిచే 'జగద్బ్రహ్మ' యను భావము ఆరూఢమైనప్పుడు మాత్రమే అద్వయమైన ఆత్మతత్త్వము నుండి విశ్వాకారమైన ఈ ద్వైతము ఎంతగా సంభవమైనను— ఆ మూల తత్త్వమునందు మాత్రము అద్వైతభావమునకు హాని కలుగదను సత్యము విశ్వసనీయము కాజాలదు. అప్పుడుగాని అచలమగు సంవిత్- లేక ప్రజ్ఞానము లేక పరంజ్యోతి అను పర్యాయపదములచే పరిభాషింపబడు పరబ్రహ్మ తత్త్వానుభూతి ప్రాప్తించదు. ఇందుచే మాయాశక్తియొక్క పరిశీలన ఆత్మతత్త్వ వివేకము పూర్తియగుటకు ఆవశ్యకమై యున్నది.

<u>ఆత్మతత్త్వ మొక్కటియే సర్వసృష్టికిని వలయు వివర్తమునకు</u>
<u>అధిష్ఠానమని తెలుపు బోధయే మాయావాదమని స్ఫురింపనగుచున్నది.</u>

ఇట్టి మాయావాదమును గీత ఇంకను బలపరుచుచున్నది.

శ్లో॥ త్రిభిర్గుణమయైర్భావై । రేభిసర్వమిదం జగత్ ।
మోహితం నాభిజానాతి । మామేభ్యః పరమవ్యయమ్ ॥
(అ. 7 శ్లో 13)

శ్లో॥ దైవీహ్యేషా గుణమయీ మమమాయా దురత్యయా
మామేవయే ప్రపద్యంతే మాయామేతాం తరంతితే ॥ (7-14)

భావములు : 13. విజయుడా! సాత్విక, రాజస, తామసము లను మూడు భావములవల్ల రాగ ద్వేష మోహములు ప్రాప్తించి ఈ జగత్తునందు వ్యామోహాలు కలుగుచున్నవి. పరాప్రకృతి సంయోగముచే రజ్జుసర్పములట్లు దృశ్యమానమగు సకల భూతభావములును శబ్దాది విషయములచే రాగద్వేష పూరితులై నన్ను నా పారమార్థిక స్వరూపమున జూడజాలకున్నారు — అంటే, తమ స్వస్వరూపభావమును పొందజాలకున్నారు.

14. పరాఽపరరూపములతోను త్రిగుణములతోను కూడియుండి యున్నదగు మాయాశక్తి ఈశ్వరసంబంధమైనది గనుక దాని నతిక్ర మించుట కష్టము. మాం ఏవ అనగా (ఎవరైతే సర్వ జీవ ధర్మములను విడచి) కేవల స్వరూపుడనగు నన్నే పొందుచున్నారో వారే మాయవలన కలుగు అజ్ఞానమును దాటు సమర్థులగుచున్నారు. అంటే సర్వజీవ ధర్మము లను వదలి ఆత్మధర్మముల నెవరు పొందుదురో (మమసాధర్మ్యమాగతః) వారే ఈ మాయను దాటగలరు.

కార్యబ్రహ్మస్థాయియం దీమాయ అర్ధనారీశ్వరి. బ్రహ్మమునందు బ్రహ్మి; శ్రీహరియందు శ్రీయయి సర్వప్రాభవాధార యగును. ఇది ప్రస్థానములు మూటియందును పేర్కొనబడుచునే యున్నది. ఐనను శ్రీ దక్షిణామూర్తి స్తోత్రమునందు సంకలనముజేసి ఒకేచోట ప్రతిష్టింపబడినందున ఆ భావములు సుబోధకములై యున్నవి. అందు జ్ఞానాష్టక మనబడు శ్లోకములయందు రెండు మూటిని అవగాహన జేసికొందము.

శ్లో॥ విశ్వందర్పణ దృశ్యమాన నగరీతుల్యం నిజాంతర్గతం
పశ్యన్నాత్మని మాయయా బహిరివోద్భూతం యథానిద్రయా ।
యస్సాక్షాత్కురుతే ప్రబోధసమయే స్వాత్మానమేవాద్వయం
తస్మై శ్రీ గురుమూర్తయే నమయిదం శ్రీ దక్షిణామూర్తయే ॥

ఈ శ్లోకమున నిజాంతర్గతం అనుమాట ప్రధానమైనది— ఏమన చరాచర ప్రపంచమంతయు ఒక అద్దములో ప్రతిబింబించు నగరము, ఆ అద్దమునందే అంతర్గతమైయున్నట్లు కనిపించుతీరున, జీవేశ్వర జగత్తు లనబడు అధ్యారోపిత తత్త్వములు మూడును నిజాంతర్గతములు అనగా ఆ సర్వాత్మతత్త్వమునందే అంతర్గతమై యుండియు- ఆత్మకు బాహ్యమునందున్నట్లే స్ఫురించును. ఇందుకు దృష్టాంతముగ స్వప్నము ప్రసక్తమగుచున్నది. స్వప్నమునందలి దృశ్యములు స్వప్నద్రష్ట మెదడునందే ప్రభవించుచున్నను, ఆ దృశ్యములు, అతడెక్కడి విమానములు, ఆతనికి బాహ్యమున నున్నట్లే గోచరించుచున్నవిగదా! అట్లే— (యథానిద్రయా) సర్వచరాచర జగత్తున్ను సర్వవ్యాపియైయున్న ఆత్మయందే అంతర్గతముగ నుండియు మాయాశక్తి ప్రభావమువలన తనకంటె వెలుపలనున్నట్లే తెలియబడుచున్నది. మరియు "స్వాత్మానమేవాద్వయం" అను బోధ జీవతత్త్వము

భ్రాంతిజ్ఞానమువలన అజ్ఞాన భూమికయందు ప్రమాతగ తెలియబడుచున్నను జ్ఞానభూమికయందు తానే శుద్ధచైతన్యతత్త్వముగ అనగా ఆ సర్వాత్మ తత్త్వము తానే యని అనుభూతి పొందును. ఈ అనుభూతి ప్రాప్తించుటకు ఈ మాయాతత్త్వవివేకము పొందుటావశ్యకము. ఇందుకు గీత 7-13-14 అధ్యాయములు సహకారులు కాగలవు. మరొక శ్లోకభావమును గ్రహింప యత్నింతము.

శ్లో॥ బీజస్యాంతరివాంఙ్కురో జగదిదం ప్రాఙ్నిర్వికల్పం
పునర్మయా కల్పిత దేశకాల కలనావైచిత్ర్యచిత్రీకృతం ।
మాయావీన విజృంభయత్యపి మహాయోగీవయః స్వేచ్ఛయా ॥
—తస్మైశ్రీ

భావము : ఒక గింజయందు కారణరూపముననున్న మొలక వర్షాది పరిస్థితుల ప్రభావముచే కార్యరూపములగు కాండము, శాఖలు, పత్రపుష్ప ములుగ పరిణమించి పుష్పించి ఫలించి ఆ ఫలములయందలి కారణరూపమును బీజములందు ప్రస్ఫుటించుటను పరిశీలింప, స్థూలమగు కార్యములు (వస్తు వులు) సమస్తము సూక్ష్మమునుండియే రూపొందునని తెలియుచున్నది.

"మట్టి" అను పదము ఆచెట్టు ఆకులకు, కొమ్మలకు, కాయలకు, ఊడలకు- ఆ చెట్టునందలి సర్వమునకును వర్తించునట్లు, ఎట్టి కార్యమున కైనను సూక్ష్మరూపాంశయే ఆధారమని, ఆ సూక్ష్మరూపమే ఆత్మయని మట్టిఆకు, మట్టికాయ, మట్టివూడ అను మాటలవలన తెలియుచున్నది. ఇందు "మట్టి" కారణాంశయు ఆకులు, కాయలు, ఊడలు కార్యములనియు తాత్పర్యము. "మట్టి" అనేది మార్పులేని ఆత్మతత్త్వమువంటిదికాగా,

ఆకులు కాయలు మున్నగునవి మాయాశక్తి పరిణమింప ప్రాప్తించినపనియే గ్రాహ్యాంశము. ఇదియే కార్యకారణభావము. కనుక కార్యకారణములకు భేదములేదు. తాత్త్వికముగనున్న స్థితి అనన్యత్వమే. ఈ అనన్యత్వమే ఆత్మతత్త్వానుభూతి.

తత్త్వసారమేమన— ఈ ప్రపంచము పంచీకరణ ప్రక్రియచే ప్రభవించుటకుముందు భోక్త-భోగ్యములవంటి భావరహితమును, నిర్వికల్పమును అయిన సన్మాత్రముగ నుండెను. అనగా ఆత్మతత్త్వమే అయియుండెను; సద్రూపమున ఏకైకమై, కేవలమైయుండెను. అదియే కారణరూపము. కాని ఈశ్వరాధిష్టితమగు మాయచే కల్పింపబడిన దేశకాలములచే వివిధ నామరూపములుగ విభక్తమై సృష్టి జరిగెను కనుక ఈ మాయాతత్త్వమునకు ఆధారమైనదే ఆత్మతత్త్వము. సన్మాత్రమన అసత్పదార్థ సంబంధము లేని కేవల సత్పదార్థమగు బ్రహ్మము మాత్రమేనని భావము. Where ever there is an external material process, it is but one side or aspect of the real Subtle Process.... the Arman· Thinking Substance and extending substance or one and the same. (Spinoza)

ఆత్మతత్త్వ విషయకమగు భావములు వేదాన్తమునకు సంబంధించినవైయున్నను యోగ. అ. 4. న 12-13 సూత్రములున్న ప్రకృతిని పరిగణించి ఎట్లు ఆలంబనము నివ్వనగునో తెలుపుచున్నవి.

"అతీతా నాగతామ్ స్వరూపతోఽస్త్యధ్వభేదా ధర్మాణామ్" 12.

"తేవ్యక్తసూక్ష్మా గుణాత్మానః" 13.

అతీతం = వినాశము పొందనిది.


అనాగతం = భవిష్యత్తునందు వ్యక్తమగునది.

ధర్మములు = వాసనలు = instincts

వాసనలు స్వరూపనాశము నందవు. వాటియందు అతీతత్వము కలుగుచుంటయే వాటికి నాశన మనబడును. అనగా నిజమునకు నాశనము లేకపోయిను వ్యవహారమున ఉన్నట్టేయుండి అదృశ్యమగుట, మరియు భవిష్యత్తున రూపొంది దృశ్యమానమగుటయు.

వ్యక్తసూక్ష్మాః = వర్తమానమందు వ్యక్తమగుచున్నట్టియు అతీతానాగతములు సూక్ష్మములు.

అహంకారము మున్నగు ప్రకృతికార్యములన్నియు త్రిగుణస్వరూపములే. ప్రకృతి సంబంధములగు సత్త్వరజస్తమోగుణములు పరిణామ నిత్యములు. వాటి వికారములైన సర్వభావపదార్థములున్ను ప్రకృతికి అభిన్నములే అంటే ప్రకృతికి సంబంధించినవే అయినందున నిత్యములే అయినప్పటికిని పరిణామసత్యములేగాని, స్వరూపనిత్యములు గావు. ప్రత్యగాత్మ అనబడు కూటస్థుడుమాత్రము మార్పుల బొందని ఆత్ముడు. ఈతడు త్రికాలములయందును మార్పుల బొందడు. ఈతడే సర్వాత్మయగు పరమాత్మ. ఇదియే ఆత్మతత్త్వ స్వరూపము.



— గీతాబోధ - ఆత్మతత్త్వము —

ఆత్మతత్త్వ వివేక సముపార్జనకు ఇంతవరకు

i. అవస్థాత్రయమును ప్రాతిపదిక తీసుకొనియు

ii. ఉపనిషద్వాణి ప్రవచనముల గ్రహించియు

iii. ప్రత్యభిజ్ఞా దర్శనమునందలి శివాద్వైతమును

iv. మాయావాద పరిశీలనవల్లను ప్రయోజనము పొందితిమి.

ఇక ఆత్మతత్త్వమును ప్రస్థానములలో ప్రసిద్ధమైన భగవద్గీత ఎట్లు బోధించునో గ్రహింతము. గీతయందలి బోధను అవగాహనతో నేర్చుటకు ముందొక ధర్మసూక్ష్మమును గమనించి గుర్తుంచుకొనుట అవశ్యకము. ఏమన— అర్జునునకు కలిగిన విషాదము అను దోషము మనస్సుకు సంబంధించినట్టిదని మన సామాన్యజ్ఞానమున కందు విషయము. అందుచే

శ్లో॥ క్లైబ్యం మాస్మగః పార్థనైతత్త్వ య్యుపపద్యతే ।
క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతప॥ (అ2. శ్లో.3)

అను శ్లోకభావము ఏమన— నపుంసక భావమగు భయము నీయందు కలుగుట యుక్తముగాదు. హృదయదౌర్బల్యమును మనశ్చాంచల్యమును విడిచి యుద్ధసన్నద్ధుడవు కమ్ము ! అను వాక్యములు, మనోధైర్యము కలిగించుటకు సామాన్యులుజెప్పు పదములుగనే మనకు దెలియవచ్చుచున్నవి. ఇంకనూ మరికొంతవరకు ప్రేరేపించి ఉత్తేజపరచుటకు "అనార్య జుష్ట మస్వర్గ్య అకీర్తికరమ్"— అనగా శిష్టులగు ఆర్యులచే పొందబడనట్టిది స్వర్గమునకు దూరము జేయునట్టిది, నీవంటివారి కీర్తికి భంగకరమైనదియని చెప్పి,

మనస్సుకు స్థైర్యము కలిగించుట ఫలప్రదముగా యున్నందున— భౌతిక మగు మనస్తత్వశాస్త్ర ముపకరింపదను భావముతో పారమార్థికమగు ఆత్మ తత్త్వ శాస్త్రమును— జ్ఞానవిజ్ఞాన భావములతో పరాఽపరప్రకృతులబోధతో క్షేత్రక్షేత్రజ్ఞుల స్వరూపముల బోధతో జ్ఞానములలోకెల్ల ఉత్తమమగు గుణత్రయ విజ్ఞానబోధతో మరియు పురుషోత్తమతత్త్వ జ్ఞానోపదేశముతో చిత్తమునకు స్వస్థత కలిగింపవచ్చునని భావించి మనస్సునకును అధిష్ఠానపర మగువివేకమును అందింప యత్నించి సఫలుడయ్యెను. కనుక భగవద్గీత మనస్తత్వ ఆత్మతత్త్వ ప్రదాయియని మనము గ్రహింపవలయును. It is a Science of both meterial and metaphysical psycho-logy. Psyche is soul or the Jeeva wipe off the nescience of the Jeeva and expose it as the Atman or the thing in-itself or the Substratum, is meta Physical Psychology. ఈ విషయము 'విజయగోపాలమను మా గ్రంథమునందు ఒక ప్రత్యేకా ధ్యాయముగ ప్రదర్శింపబడినది'. పై జెప్పిన విషయమును భగవద్గీతకు తాము రచించిన భాష్యారంభమునందు శ్రీ శంకరు లిట్లు దెలిపిరి.

"మహతి శోకసాగరే నిమగ్నస్య అర్జునస్య ఆత్మజ్ఞానాత్ అన్యత్ర ఉద్ధరణ మపశ్యన్ భగవాన్ వాసుదేవః కృపయా అర్జునం ఉద్దిధారయిషుః. ఆత్మజ్ఞానాయ అవతారయన్ ఆహ."

భావము : సంగ్రామసన్నద్ధుడై వచ్చిన అర్జునుడు తన గురుదేవులు, ఆప్తులు, అనుంగు బంధుగులు ఆని యందు హతులగుదురని విషాదపడుచుండ ఆతని రథసారథిగ వచ్చియుండిన బావయగు కృష్ణుడు భగవానుడై ఆతని మనస్సుకే సారథ్యమువహించి ఆతని విషాదమునకు త్రిగుణముల ప్రభావము

వల్ల ఆత్మవిషయమున కలిగిన అసంభావన విపరీతభావనలే కారణమని గ్రహించి, ఆత్మజ్ఞానముచేతగాని ఆతని అంతఃకరణమునకు సంభవించిన అజ్ఞానపుటామయము తొలగి స్వస్థత కలుగజాలదని భావించి ఆత్మతత్త్వ వివేకమును బోధించెను. ఆత్మతత్త్వమే భగవద్గీతకు విషయము. అపుడు అర్జునునకు క్లైబ్యముపోయి ధీరుడై రణరంగమున నిలిచెను. కనుక గీతా బోధ భౌతికమునకు సంబంధించిన మానసిక చికిత్సగాదు. అది భౌతికమును పారమార్థికముతో ప్రభావితముజేసి చెప్పిన జ్ఞానవిజ్ఞానబోధ. క్షేత్రక్షేత్రజ్ఞ విభాగములజేసియు గుణత్రయ విభాగముజేసియు ఉపదేశించిన ఆత్మతత్త్వ వివేకపూర్వక అపూర్వబోధ. అనగా ఆత్మస్వరూప వివేకము కలిగించుటచే చేయు చిత్తసంస్కరణ. కనుకనే ఇది An exposition of the metaphysical Principle యని పేర్కొనబడుచున్నది. ఈ చికిత్సా విధానమును ఆయుర్వేదమున మంగళాచరణ శ్లోకము ఎంతచక్కగా సూచించినదో వినండి :

శ్లో॥ రాగాదిరోగాన్ సతతానుషక్తాన్ అశేషకాయప్రసృతా నశేషాన్ ।
ఔత్సుక్యమోహాఽరతిదాన్ జఘాన యోఽపూర్వవైద్యాయ
నమోఽస్తు తస్మై॥

భావము : రజస్తమోగుణ ప్రభావము మనస్సుపై ప్రసరింప రాగాది రోగములు ప్రభవించి శరీరవ్యాధులు కలుగును. అనగా రాగ, ద్వేష, కామ, క్రోధాదులకు దేహమునందలి నరములపై కుపిత, ప్రశాంతాది ఉద్వేగముల స్పందింపజేసి వాహికారహిత గ్రంధులపై (ductless glands) ప్రభావమును ప్రసరించి వాత పిత్త కఫములను త్రిధాతువుల సహజ ధర్మములను అస్తవ్యస్తముజేసి దేహవ్యాధుల గలిగించును. కనుక వీటికి దేహ

చికిత్సలేగాక పారమార్థికమునకు సంబంధించిన తాత్త్విక చికిత్సలచేతగాని సంపూర్ణస్వస్థత కలిగింపబడదు. అజ్ఞానము అరతి మున్నగు నీ మానసిక వ్యాధుల తొలగించి ఆత్మకు స్వాస్థ్యము కలిగించు అపూర్వవైద్యుడగు నారాయణునకు నమస్కరించుచున్నాను. ఈ సందర్భమున శ్రీకృష్ణుడే అట్టి అపూర్వవైద్యుడు ఆత్మజ్ఞానముచే చిత్తశాంతి వివేకము ధర్మానురక్తియు గలిగించి తద్వారా దేహధాతువులను సంస్కరించి మానవునకు ఆరోగ్యము కలిగించు విధానమిది. ఈ చికిత్సాసూత్రమును మన అందరికీ వర్తింప జేయుటకే అర్జునుని మాధ్యమమున గీతాబోధ ప్రసక్తమైనది. ఆత్మజ్ఞానముతో మనస్తత్వమును సరిదిద్దుటయే ఇందలి సూత్రము. దేవాసుర సంపత్తులకు మానసిక స్వస్థతయే మూలకందము.

స్వస్థత యన నేమి? ఆయుర్వేదభాషము వినండి :

శ్లో॥ సమదోషస్సమాగ్నిశ్చ సమధాతుమలక్రియః
ప్రసన్నాత్మేంద్రియ మనాః స్వస్థఇత్యభిధీయతే ॥

భావము : మనస్సుతోగూడ పదునొకండగు ఇంద్రియములు, ఆత్మయు ప్రసన్నముగ ప్రశాంతముగ నున్నప్పుడే మనము ఆరోగ్యవంతులము. ఇది ప్రాప్తించనపుడు ఎంత కండలు తిరిగిన యోధుడైనను అస్వస్థుడే. ఇట్లు స్థితప్రజ్ఞుడు గానివానికి వేదాన్తము నిరర్థకమేయగును.

"అశోచ్యానన్వశోచ స్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే" అను శ్లోకమున అర్జునా! భీష్మ ద్రోణాదులు చత్తురని విలపించుచుంటివి కానీ దుర్యోధన దుశ్శాసనాదులు గత ప్రాణులుగాక బ్రతికియే యుండే. నీ యందలి రాగ

ద్వేషాదులు ప్రకోపించి ప్రబలి వారిని చంపి సంతసింపదలచుచున్నావు. శోకమోహములు సప్తధాతుమయః పిండమునే ఆత్మగా భావించువారికి మాత్రమే సంభవించును. దీనిని "దేహాత్మబుద్ధి" యందురు. ఇది తొలగిన వారికే ఆత్మతత్వానుభూతి అతిశయించి అమృతస్వరూపు లగుదురు.

శరీరము స్థూల సూక్ష్మ కారణరూపములతో గూడియున్న ఒక సంపుటి. గీతయందు ఇది క్షేత్రమని పేర్కొనబడినది. ఇది మనోబుద్ధ్యహంకారములతో కూడియున్నది. ఇట్టి క్లిష్టమగు (complicated) సంపుటియగు ఈ శరీరమునం దంతర్యామియైయుండి సర్వము తెలిసికొనుచుండు ప్రజ్ఞయే చైతన్యము. Consciousness = ఎరుక. ఈతడే క్షేత్రజ్ఞుడు- ప్రత్యగాత్మ- కూటస్థప్రతిభాసయగు చిదాభాసుడు. ఈ భావమును గీత ఎట్లు తెలిపెనన—

శ్లో॥ క్షేత్రజ్ఞం చాపి మాంవిద్ధి సర్వక్షేత్రేషు భారత ।
క్షేత్ర క్షేత్రజ్ఞ యోర్జ్ఞానం యత్తద్జ్ఞానం మతం మమ (13-2)

సర్వక్షేత్రములయందును క్షేత్రజ్ఞుడనబడు చైతన్యమును నేనే నని తెలుసుకో! ఈ క్షేత్రజ్ఞుడని వ్యవహరింపబడు హిరణ్యగర్భతత్త్వమగు నాకును ఆ సర్వాత్మ తత్త్వమగు బ్రహ్మమునకును అభేదమేగాని భేదమనునది లేదు. I and my father are one. అంటే, "తాను" అను పదమునకు చైతన్యరూపుడైన ప్రత్యగాత్మయే సమ్యక్ భావము, ప్రత్యగాత్మగ తెలియబడుచున్న నేను పరమాత్మకు అనన్యతత్త్వమునని తెలియుటయే వేదాన్తశాస్త్ర లక్ష్యము.

శంక :. భ్రాంతచిత్తులగు జీవులను, కేవల జ్ఞానస్వరూపుడగు పరమాత్మతో అభిన్నునిగ పరిగణించుటెట్లు ? ఇందుకు సమాధానమే

శ్లో॥ సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ
అహం త్వా సర్వపాపేభ్యో మోక్ష ఇష్యామి మాశుచ. (గీత. 18-66)

ఇదియే గీతాబోధకు ఉపసంహార శ్లోకము. ఇందలి కీలకము : వ్యక్తుల దృక్పథములబట్టి ఏ ప్రవచనమునకైనను లభించు వివేకము వారి వారి జీవధర్మముల కనుగుణముగ భేదించుట మన అనుభవమే. జీవధర్మములన మోక్షాపేక్ష గలవారిలో కర్మనిష్టయందభిరుచిగలవారు కొందరుకాగా-సాంఖ్యనిష్టయందభిరుచిగలవారు మరికొందరున్నారు. కర్మనిష్ఠులు ఐహిక ఫలముల నపేక్షించువారు కొందరు. జ్ఞానవైరాగ్యములనే లక్ష్యముగ పెట్టుకొని నిష్కామపూర్వక, చిత్తశుద్ధి ప్రాప్త్యైకలక్ష్యముతో బ్రహ్మభావముతో బుద్ధ ముక్త స్వరూపులు గావలెనని చిత్తవృత్తులనణచి అమనస్కులై పరబ్రహ్మస్వరూప సంసిద్ధినే— సాయుజ్యము నపేక్షించు జ్ఞానయోగులు కొందరు గలరు. వీరు దేహాత్మభావముచే సంభవమగు అహంకార మమకార కర్తృత్వ భోక్తృత్వాది సర్వజీవధర్మములనుండి ముక్తులై స్వరూపానుభూతికై ఆ సచ్చిదానంద స్వరూపుడగు ఏకైకతత్త్వమును శరణు బొందుదురు. కనుక సాంఖ్యనిష్ఠయే తరణోపాయమను తాత్పర్యము లభించుచున్నది. జీవధర్మములనుండి ముక్తుడై ఆత్మధర్మముల నాహ్వానము జేసికొన్నప్పుడే పరమార్థప్రాప్తియని పర్యవసించుచున్నదీ శ్లోకభావము. జీవధర్మములు త్రిగుణాత్మికయగు ప్రకృతివలన ప్రాప్తించును. స్థూల సూక్ష్మ శరీరములేగాక కారణ శరీరముకూడ నశించినప్పుడే ఆత్మధర్మముల బొందుటయగు. విజయ గోపాలము అను నా గ్రంథములో సర్వ (జీవ) ధర్మాన్ అను పదవివరణయే నాకు "చిత్కళాతపస్వి" యను అభినందనను సంతరించి యిచ్చినదని సవినయముగ విన్నవించుకొనుచున్నాను.

తత్త్వసార మేమన— ఆత్మ (తాను) అని చెప్పబడుచున్న తత్త్వము. స్థూల సూక్ష్మ కారణశరీరములకు బాహ్యాంతరముల వ్యాప్తమైయున్న శుద్ధ బుద్ధ ముక్త చైతన్యమే— అనగా జీవాత్మ పరమాత్మలకు అధిష్ఠాన భూతమైయున్న అచల పరిపూర్ణ పరబ్రహ్మతత్త్వమే. It is the highest plane of consciousness called the Unity Consciousness.

మనసుతోకూడిన జ్ఞానేంద్రియము లారును లేకయుండియు వాటి గుణములచే ప్రకాశించునట్టిదియు సర్వప్రపంచమును ధరించుచు త్రిగుణ కార్యములకును సాక్షియగునదియే ఆత్మ.

శ్లో. సర్వేంద్రియ గుణాభాసం సర్వేంద్రియ వివర్జితం ।
అసక్తం సర్వభృచ్చైవ నిర్గుణం గుణభోక్తృచ ॥ (గీ. 13-14)

శ్లో. కర్మణ్య కర్మయః పశ్యేద కర్మణిచ కర్మయః ।
సబుద్ధిమాన్ మనుష్యేషు సయుక్తః కృత్స్నకర్మకృత్ ॥ (గీ.4-18)

భావము : ఇచట కర్మయనగా దేహేంద్రియ మనోబుద్ధులతో గూడియున్న నామరూపప్రపంచము. అకర్మయన నిర్వికారము నిరంజనము జ్ఞానమాత్రము నగు ఆత్మస్వరూపము. ఈకర్మ అకర్మను అధిష్ఠానముగ జేసికొని రజ్జుసర్పాదు లట్లు బయలువెడలివట్టిదనుట వాచారంభణము మాత్రమేనని గ్రహించవలయును. మరియు దేహేంద్రియ మనోబుద్ధుల యొక్క నిశ్చలరూపమగు అకర్మను స్వస్వరూప వ్యతిరిక్తమగు కర్మగా దెలిసికొనుటయే అకర్మయందు కర్మను దెలిసికొనుట.

ఇట్లాత్మయొక్క స్వస్వరూపమును- తద్భిన్నమగు దేహేంద్రియాది ప్రపంచముయొక్క మిథ్యాత్వమును దెలిసికొన్నవాడే విద్వాంసుడు.

N. B. : నిర్వ్యాపారత్వముకూడ నొకవిధమగు కర్మయే యగు చున్నందున దానిని అకర్మయని చెప్పరాదు. పారమార్థికమగు నిష్క్రియ స్థితియే అకర్మ. కనుక కర్మయగు జగత్తునుకూడ అకర్మయొక్క ఆవిష్కరణమనియో భ్రాంతిజ్ఞాన సంజనిత పూర్వకమనియో అందుచే అధిష్ఠాన తత్త్వమునకు అనన్య అభిన్నతత్త్వమని విశ్వసించుటయే కర్మయందు కర్మను అనుభూతి పొందుట. ఇట్టిది సర్వేంద్రియ గుణాభాసం....

శ్లో॥ న చ మత్స్థాని భూతాని పశ్యమే యోగమైశ్వరమ్ ।
భూత భృన్నచ భూతస్థోమమాత్మా భూతభావనః ॥ (9-5)

పదములు : భూతభృత్ చ = భూతముల ధరించినదయ్యును

భూతభావనః = భూతముల ఉత్పత్తిస్థితులకు కారణభూతమగు నా ఆత్మస్వరూపము

భూతభృత్ = భూతముల ధరించియు

భూతస్థః = భూతములయందున్నది న = కాదు.

తాత్పర్యం : భూతముల ఉత్పత్తిస్థితులకు కారణమగు నా ఆత్మ (స్వరూపము) భూతములకు ఆధారము, ఆధేయమునైనట్టిది గాదు; అంటే ఆత్మ భూతములను తాను ధరించియుండలేదు. భూతములచే ధరింపబడి వాటియందుండనూలేదు. ఇక్కడ ఒక చిక్కు ఎదురౌచున్నది. ఏమన— భూతములు వేరు, పరమాత్మ వేరు అను భావస్ఫూర్తి కలుగుచున్నది.

రెండు భావపదార్థముల నంగీకరించితే ద్వైతమే సంభవమగుగదా! దీనికి పరిష్కారమెట్లు — రజ్జువు, సర్పమును రెండుగావు అనుటకు రజ్జు సర్ప

భ్రాంతిని ఉదాహరణగ జెప్పియుండెను శంకరుడు. దీనిని హృదయంగమముగ గ్రహించినవారికి శాస్త్రహృదయము విశదమై ఒక పరిష్కారమార్గము ప్రాప్తించును. ఈ వివరణను పరిశీలించండి.

వంకర టింకరుగయున్న తాడొకటి నేలపై పడియున్నది. అది సంజ చీకటి సమయము. లేక ఒకవేళ వెలుతురు ఉన్నను, చూచేవాని కంటియందొక దోషముండియుండిన— దానినిచూచి ఇక్కడ ఏదో యున్నట్లున్నదే! ఇది— ('ఇది' ఏదో ఇంకా గ్రహింపబడలేదు) అనే భావము అజ్ఞానమునందలి తమోగుణ ప్రాబల్యముచే కలిగినట్టిది. తమోగుణము అజ్ఞాన కారకము కనుక, మన చూపువల్ల కలిగిన జ్ఞానము 'ఇది' దగ్గిర ఆగిపోయినది. ఆ అజ్ఞానమునందు సత్వగుణాంశకూడ యుండినందున— ఇది పామువలెనున్నదేయను స్ఫూర్తి కలుగుచున్నది. తాడు ఇక్కడ పాముగ తెలియబడుచున్నదిగానీ ఆపాము తాడునందు లేదు. పాముగా కనిపించేతాడు పాము గాదు ఇప్పుడు మనకు రాశిపూర్వకమగు స్వరూపమేలేని పామొకటి ప్రభవించి దృగ్గోచరమగుచున్నదిగాని— ఇది తాడునందు ఆధేయముగాదు. దీనికి తాడు ఆధారముగాదు. అసలు అక్కడ తాడు అనబడేది ఒకటి ఉండకపోతే- ఆధారము ఆధేయము అనే పదములకు ప్రసక్తి యుండేది కాదుగనుక అది అధిష్ఠానము— ఈపాము ఆ అధిష్ఠానముపై అధ్యారోపితమైనదేగాని నిజమునకు ఉనికితో ఉండలేదు. దీనినే "ఇల్యూషన్" అని అంటారు. ఈ పాము ఉనికివంటి ఉనికిగలదే ఈ ప్రపంచము అంటారు పెద్దలు. ఈ భావమును విశ్వసించగలవారికి "ఉన్నది వకటే" రెండవది తాత్త్వికముగ లేదు అను మాయావాదసిద్ధాంతము అవగాహన కాగలదు. ఇట్టి అవగాహన అందరకు కలుగజాలదు. ఇది రాజగుహ్యము. ఇదే రాజ

విద్య. ఇదే వివర్తవాదబోధకము. "వివృత్తం బ్రహ్మ జగద్రూపేణ ఇతి వివర్తమ్" అను ప్రవచన భావమునకు ఇదియే సూత్రము.

అయితే ఈ అధ్యారోపిత, భ్రాంతిజన్య పాముకు రూపమున్నది గాని రాశిలేదు, కానీ జగత్తుకు రాశియున్నదని పంచభూత విజ్ఞానము పంచీకరణ విధానములు తెలుపుచున్నవి. అయితే వేదాంతులు ఇది స్వప్నమునందు గోచరించు రాశివంటిదేగాని అన్యముగాదు, అజ్ఞానము తొలగినవెంటనే ఇదియును లేకయేపోవునని యందురు. అన్యులు (వేదాంతులు కానివారు) రాశికి పరిణామ నిత్యత్వమును దెలిపి జగత్తు పరిణమించుచు మిథ్యవలె తెలియబడునుగాని ఇది పదార్థముగ పరిగణించిన నాశము లేనిదని కనుక పరిణామసత్యమేననియు చెలుపుదురు. ఇవి రెండు దృక్పథములు.

ఈ విచారణయందలి గ్రాహ్యాంశమేమన జగత్తు భ్రాంతిజ్ఞానజన్యము గాదనియు అజ్ఞానముచే ప్రాప్తింపనది దేహాత్మభావము, అందుచే ప్రాప్తించునవి జీవధర్మములనియే. ఇక రెండు శ్రుతివాక్యములతో ఈచర్చ నుపసంహరింతును.

I. శ్రుతి :

యత్తదద్రేశ్య మగ్రాహ్య మగోత్ర మవర్ణ మచక్షుశ్శ్రోత్రం ।
యదపాణిపాదం నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం
తదవ్యయం యద్భూత యోనిం పరిపశ్యంతి ధీరాః ॥ (ముండక)

ఆత్మ అద్రేశ్యం = బుద్ధీంద్రియములచేత చూడబడదు.

,, అగ్రాహ్యం = కర్మేంద్రియ స్పర్శమున కందదు.

,, అగోత్రం = శ్రీవత్స వశిష్ఠ భరద్వాజాది ఋషి సాంప్రదాయములకు చెందినది గాదు.

ఆత్మ అవర్ణం = స్థూలం, కృశత్వం తెలుపు ఎరుపు మున్నగు ద్రవ్య ధర్మములుండవు.

,, అచక్షుశ్రోత్రం = నేత్రశ్రోత్రాది జ్ఞానేంద్రియములచే విషయ గ్రహణ ప్రక్రియ ప్రాప్తించదు.

,, అపాణిపాదం = కర్మేంద్రియము లుండవు.

,, నిత్యము = ప్రలయకాలమందును స్థిరమైయుండును.

,, విభువు = సర్వవ్యాపి.

,, సర్వగతము = ఆకాశమువలె సర్వవ్యాపి.

,, సూక్ష్మము = అణువుకంటెను సూక్ష్మాతిసూక్ష్మము = శబ్ద స్పర్శ రూప రస గంధము లనబడు పదార్థాంశలు లేనిది, అనగా తన్మాత్రలవంటి premateria‌l భూతపూర్వరూపస్థితి.

,, అవ్యయము = తరిగిపోనిది; "అస్తి జాయతే వర్ధతే పరిణమతే వినశ్యతి" అను షడ్భావ వికారములు లేనట్టిది.

,, భూతయోని = పృథివ్యాది స్థావరజంగమ పదార్థములకు మూల కారణమైనట్టిది.

పై శ్రుతివాక్యముల భావములు ఆత్మతత్త్వ నిరూపణములు :

వ్యుత్పత్తినిబట్టియు గ్రహింపగల విషయములు :

1. అతతి = బాహ్యాంతరములయందు వ్యాపించియుండునది ఆత్మ.

2. అతతి సరతీతి ఆత్మ = సంసారమునందే ఎప్పుడూ చరించునది జీవ భావ సూచకమగు ఆత్మ.

3. అత్తి ఇతి ఆత్మ = సర్వ కర్మఫలములను భుజించువాడు.(జీవుడు)

4. ఆదత్తే ఇతి ఆత్మ = సర్వ నామ రూపములును తానే గ్రహించెడి తత్త్వము. ఇది మౌలిక ఆత్మభావము.

శ్లో॥ పూర్ణమదః పూర్ణమిదం । పూర్ణాత్ పూర్ణముదచ్యతే ॥
పూర్ణస్య పూర్ణమాదాయ । పూర్ణమేవావ శిష్యతే ॥
(శుక్లయజుస్ శాంతిపాఠం)

అదం = 'అది' అది యన నేది ? కారణాత్మకమగు పరబ్రహ్మ - పూర్ణం - ఇది బ్రహ్మాండము.

ఇదం = ఇది 'ఇది' యన కార్యాత్మకమగు జగత్. అవిద్యతోకూడిన జీవుడున్ను (పిండాండము) ఇదియు పూర్ణమే.

పూర్ణమగు పరబ్రహ్మమునుండి, అనగా కారణబ్రహ్మమునుండి కార్యబ్రహ్మమగు జీవజగత్తులు కలుగుచున్నందున ఇది అనబడునదియు పూర్ణమే.

ఉదచ్యతే = ఇది పరమాత్మభావమును త్యజించదు.

పూర్ణస్య = కార్యాత్ముడైన జీవబ్రహ్మయొక్క

పూర్ణమాదాయ = కారణసత్తను అవగతం జేసికొనినందున — అవిద్యోపాధివలన గలిగిన మాయ, ఆవరణము తొలగిపోగా, జ్ఞానపూర్ణత్వము నొంది ఆత్మజ్ఞానమువలన తానుకూడ అవిచ్ఛిన్నమైన పూర్ణమునే గ్రహించి తాదాత్మ్యము నొందగా

పూర్ణమేవావ శిష్యతే = ప్రజ్ఞాన ఘనైక రస స్వరూపమగు పర బ్రహ్మయే ప్రాప్తించుచున్నది.

తత్త్వసారము : కారణరూపమగు పరబ్రహ్మ వివర్తమే కార్య రూపమగు జీవేశ్వర జగత్తులు. ఇట్లు వివర్తమగుచున్నందున కార్యకారణ ములకు అభేదము అనన్యతయు సిద్ధించుచున్నది. అందుచే కార్యకారణ ములు రెండును బీజాంకుర న్యాయానుగుణముగ ఒకే పూర్ణమగు తత్త్వమని తెలిసికొనవలెను. కారణసత్తను అవగతము చేసికొన్నయడల అవిద్యచే ప్రాప్తమైన ఆవరణ విక్షేపములు అవగతమై జ్ఞానము పూర్ణత్వము నొందగా తానుకూడ తదాత్మ్యభావముచే ప్రజ్ఞాన ఘనైక రస స్వరూపమగు పర బ్రహ్మమే పరిపూర్ణమే యగును. అదియే ఆత్మతత్త్వము. ఈ తత్త్వవివేకమే ముక్తికారకము.

పరమహంసాయ ధీమహి.

